ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
కరీంనగర్
జిల్లా వార్తలు
5
గురువారం 27 జూన్ 2024



జిల్లాలో భూ వినియోగ సర్వే



నగునూర్‌లో భూ సర్వే చేస్తున్న అధికారులు

- తేలనున్న వ్యవసాయ, ఇతర భూముల లెక్కలు
- రైతు భరోసా, భూముల విలువల నిర్ధారణకు ఆధారం
- పైలట్ ప్రాజెక్టు కింద జిల్లా ఎంపిక

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

రాష్ట్ర ప్రభుత్వం భూ వినియోగ సర్వేను చేపట్టింది. రాష్ట్రంలో ఐదు జిల్లాలను పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయగా అందులో కరీంనగర్ జిల్లా ఉంది. బుధవారం ప్రారంభమైన ఈ సర్వే ఐదు రోజులపాటు సాగనున్నది. ఈ సర్వేతో జిల్లాలో వ్యవసాయ భూమిగా పేర్కొంటున్న దానిలో వాస్తవంగా వ్యవసాయమే చేస్తున్నారా, లే అవుట్లు చేసి ప్లాట్లుగా మార్చారా, ఇప్పటికే ఏమైనా నిర్మాణాలు ఉన్నాయా, లేక సాగుకు వినియోగం లేని భూమిగానో, బీడు భూమిగానో ఉందా అన్న వివరాలు తేలిపోనున్నాయి. గ్రామ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఐకేపీ సీసీలు క్షేత్రస్థాయికి వెళ్ళి సర్వే నంబర్ల వారీగా సర్వే నిర్వహిస్తారు. ఆయా సర్వే నంబర్ భూమిలోకి వెళ్లి సెల్‌ఫోన్‌లో యాప్‌ను ఓపెన్ చేస్తారు. ఆ భూమి పట్టాదారు ఎవరు, ఎంత విస్తీర్ణం, సాగులో ఉందా లేదా అన్న వివరాలను అక్కడే నమోదు చేసి అప్‌లోడ్ చేస్తారు. గ్రామానికి ఇద్దరు చొప్పున వెళ్లి ఐదు రోజుల్లో సర్వేను పూర్తిచేస్తారు. ఈ భూమి వినియోగ సర్వే ద్వారా జిల్లాలో సాగులో వ్యవసాయ భూమి ఎంత అనే వివరాలు తేలనున్నాయి.

● పలు ప్రయోజనాలు

ప్రభుత్వం భూ వినియోగ సర్వేగా మాత్రమే దీనిని ప్రస్తుతానికి పేర్కొంది. ఈ సర్వే ద్వారా వెల్లడైన సమాచారం కమర్షియల్ భూములుగా వాటి విలువలు పెంచడానికో అలాంటి వాటికి సాగులో లేని వాటికి రైతు భరోసా పథకం కింద సహాయం అందించకుండా ఉండడానికి ఉపయోగపడుతుంది. దీంతో ప్రస్తుతం రైతు భరోసా పథకం కింద బీడు, బంజరు భూములు, వినియోగంలో లేని భూములు, ఇప్పటికే లే అవుట్లు చేసి ప్లాట్లుగా విక్రయించిన భూములకు ఆర్థిక సహాయం అందుతున్నది. కోట్లాది రూపాయలు అనర్హుల జేబుల్లోకి వెళ్తున్నాయి. వ్యవసాయ భూములను అనుమతి లేకుండా లేఅవుట్లు చేసి విక్రయిస్తున్న వారు దర్జాగా తమ తమ వ్యాపార ప్రకటనల్లో ఈ భూమి ప్లాట్ల వివరాలను పేర్కొంటూ రైతుభరోసా సహాయం అందుతున్నదని బాహాటంగా పేర్కొంటూ వ్యాపారాన్ని పెంచుకుంటున్నారు. అలాంటి అక్రమాలకు ఈ సర్వే సమాచారంతో అడ్డుకట్ట పడనున్నది.

● రైతు భరోసా అక్రమాలకు చెక్

జిల్లాలో గత వానా కాలం, యాసంగి సీజన్లలో 3,55,000 నుంచి 3,64,000 ఎకరాలకు రైతు భరోసా (రైతుబంధు) నిధులు మంజూరయ్యాయి. వీటిలో ప్రతి సీజన్‌లో 178 కోట్ల రూపాయలు రైతులకు అందాయి.రైతు భరోసా నిధులు అందుకుంటున్న భూముల్లో కనీసం 20 నుంచి 25శాతం ఇప్పటికే కమర్షియల్ ప్లాట్లుగా మారాయని, వాటితోపాటు వినియోగంలేని భూములు ఉన్నాయని అంచనా వేస్తున్నారు. ఈ సర్వే వివరాలు వెల్లడైతే ఆ సమాచారంతో అసలైన రైతులకు మాత్రమే రైతు భరోసా సహాయం అందే అవకాశం ఉంది. ఇదే జరిగితే జిల్లాలోనే ప్రభుత్వానికి ప్రతి సీజన్‌కు 40 కోట్ల రూపాయల మేరకు ఆదా అయ్యే అవకాశం ఉంది. ఈ నెలాఖరులోగా ఈ భూ వినియోగ సర్వే పూర్తికానున్నది.


పొలాల్లో సర్వే చేస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారి

ప్రీ ప్రైమరీ స్కూల్స్‌గా అంగన్‌వాడీ కేంద్రాలు


కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

తిమ్మాపూర్, జూన్ 26: రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలను ప్రీ ప్రైమరీ స్కూళ్లగా మార్చిందని, ఈ స్కూళ్లను అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ పమేలా సత్పతి సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని ఎల్‌ఎండీ కాలనీలో గల దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రంలో నిర్వహిస్తున్న ఐదు మండలాలకు చెందిన ప్రీ ప్రైమరీ స్కూల్ టీచర్ల శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ టీచర్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఆటపాటలతో విద్యను అందిస్తూ చిన్నారుల్లో గుణాత్మక మార్పు తీసుకురావాలన్నారు. ప్రీ ప్రైమరీ స్కూళ్లను అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని, కష్టపడే టీచర్లకు తగిన గుర్తింపు ఇస్తామన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ కార్యక్రమాలు అమలు చేయడంలో టీచర్ల పాత్ర కీలకమని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి జిల్లా సంక్షేమ అధికారి సబిత, తహసీల్దార్ కనకయ్య పాల్గొన్నారు.

అనారోగ్యంతో యువకుడి ఆత్మహత్య

శంకరపట్నం, జూన్ 26: శంకరపట్నం మండలం తాడికల్ గ్రామంలో ఓ యువకుడు అనారోగ్య సమస్యలు తట్టుకోలేక ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కచ్చకాయల సంపత్ (35) కొన్ని సంవత్సరాల నుంచి మధుమేహంతో బాధపడుతున్నాడు. చికిత్స తీసుకుంటున్నా ఫలితం లేకపోయింది. షుగర్ లెవల్స్ పెరిగి కిడ్నీలు చెడిపోయాయి.అనారోగ్య సమస్యలు తట్టుకోలేక, జీవితంపై విరక్తి చెంది మంగళవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరే సుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సంపత్ భార్య తిరుమల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొనిదర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐపాకాల లక్ష్మారెడ్డి తెలిపారు.

మున్సిపల్ కార్మికులకు రూ. 26 వేల వేతనం చెల్లించాలి



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న మున్సిపల్ వర్కర్స్ ఎంపాయిస్ యూనియన్ ఉద్యోగులు

సుభాష్‌నగర్, జూన్ 26: నూతన పీఆర్సీలో మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26 వేలు రూపాయలుగా నిర్ణయించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు గీట్ల ముకుంద రెడ్డి డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలపై సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట మున్సిపల్ కార్మికులు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీల్లో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, ఎన్ఎంఆర్, ఫిక్స్‌డ్‌పే తదితర పద్ధతుల్లో ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. వారికి రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం 26 వేల రూపాయలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. జీవో నం. 1037లో ప్రతిపాదించిన మున్సిపాలిటీల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సేవలను థర్డ్ పార్టీకి అప్పగించాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. ప్రస్తుతం పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, ఎన్ఎంఆర్, ఫిక్స్‌డ్ పే కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు యు శ్రీనివాస్, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు అశోద రవీందర్, పోచయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్, కార్పొరేషన్ అధ్యక్షుడు దాసరి రాజమల్లయ్య, కార్యదర్శి కె రవి, హుజూరాబాద్ కార్యదర్శి అజ్జు, చొప్పదండి అధ్యక్షుడు అంజయ్య, కార్యదర్శి శంకరయ్య, జమ్మికుంట అధ్యక్షుడు బుజ్జమ్మ, సరోజ, జోగు గంగయ్య పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న గ్రామ పంచాయతీ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్, ఉద్యోగులు

● పెండింగ్ వేతనాలు చెల్లించాలి

గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధా న కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులకు మూడు నెలల నుంచి 12 నెలల వరకు వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఈ విషయాన్ని ఇప్పటికే అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లాన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీలకు నిధుల విడుదలలో జాప్యం చేయడం వల్లే జీతాలు ఆగిపోయాయని తెలిపారు. వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లిం చాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో జిల్లా అధ్య క్షుడు రాచ ర్ల మల్లేశం, కోశాధికారి ఇండికా రవీందర్‌రావు, ఉప పాధ్య క్షుడు కాప్పాక శంకర్, మహిపాల్, ప్రేమ్ కుమార్, ఎలక పల్లిసారయ్య, వడ్లూరి లక్ష్మీ నారాయణ, చంద్రయ్య, లక్ష్మీ, స్వరూప పాల్గొన్నారు.

ఏబీవీపీ విద్యాసంస్థల బంద్ విజయవంతం


విద్యార్థులతో కలిసి నినాదాలు చేస్తున్న ఏబీవీపీ కార్యకర్తలు

కరీంనగర్ టౌన్, జూన్ 26: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బుధవారం చేపట్టిన విద్యా సంస్థల బంద్ జిల్లాలో విజయ వంత మైంది. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించ డంలో రాష్ట్ర ప్రభుత్వం విఫల మైందని విమర్శించారు. అనేక సమస్యలతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నా రన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యాశాఖ మం త్రిని నియమించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణకు చట్టం అమల్లోకి తేవా లని, లక్షల ఫీజుల వసూలు చేస్తున్న విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు, నగర కార్యదర్శి బామండ్ల నందు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చింతల్తాడెం మధు, నగర సంయుక్త కార్యదర్శి నాగరాజు, శ్రీవర్ధన్, వంశి, యోగేష్, విగ్నేష్, రాకేష్, విష్ణు, ఉదయ్ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

కరీంనగర్ టౌన్, జూన్ 26: నగరపాలక సంస్థ పరిధిలోని ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మించిన కట్టడాలు, అనుమతి లేని నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికా రులను ఆదేశించారు. బుధవారం ఆయన నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో మున్సిపల్, రెవెన్యూ అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలోని భూములను గుర్తించి, వాటి సర్వే నంబర్ల వివరాలను తెలపాలని సూచించారు. ఆయా భూముల్లో ఏమైనా అక్రమ కట్టడాలు ఉంటే వాటిని కూల్చివేయడం, అక్రమంగా ఇంటి నంబర్లను కేటాయిస్తే వాటిని రద్దు చేయడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. నగరపాలక సంస్థ అనుమతి లేకుండా, అనుమతి కంటే ఎక్కువగా చేసిన నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ టౌన్‌ప్లానింగ్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఏమైనా సమస్యలుంటే వాటిని డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. సమావేశంలో ఆర్డీవో మహేశ్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ స్వరూపరాణి, టౌన్‌ప్లానింగ్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సామాజిక చైతన్యంతో యువకులు రాజకీయాల్లోకి రావాలి

సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి



మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

భగత్‌నగర్, జూన్ 26: సామాజిక చైతన్యంతో విద్యార్థి, యువకులు రాజకీయాల్లోకి రావాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతుల్లో భాగంగా బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలపై కమ్యూనిస్టులది నిర్మాణాత్మక పాత్ర అన్నారు. మతాల పేరుతో బీజేపీ ప్రజల మధ్య అంతరాలు పెంచుతోందన్నారు. ప్రశ్నించే గొంతు కగా నిలదీస్తేనే తగిన గుర్తింపు ఉంటుందన్నారు. అంతరాలు లేని సమాజ స్థాపనకు ఉద్యమిస్తు భ్రష్టుపట్టిన రాజకీయాలను ప్రక్షాళన చేసి ముందుకెళ్లాలన్నారు. విద్యారంగంపై అమలవుతున్న హిందుత్వ ఎజెండా అంశాన్ని ప్రొఫెసర్ కాసీం వివరించారు. శిక్షణ తరగతులకు ప్రిన్సిపాల్‌గా కసిరెడ్డి మణికంఠరెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్‌గా రఘురాం నాయక్ వ్యవహరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు అశోక్ స్టాలిన్, రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ గ్యార క్రాంతి, రాజు పాల్గొన్నారు.

నీట్ కుంభకోణం జాతీయ కుట్రలో భాగం : ఘంటా చక్రపాణి

నీట్ కుంభకోణం వెనుక జాతీయ కుట్ర దాగి ఉనన్నదని టీఎస్‌పీఎస్సీ మాజీ చైర్మన్ ఘంటా చక్రపాణి ఆరోపించారు. బుధవారం కరీంనగర్‌లో నిర్వహిస్తున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులకు ఆయన హాజరై భారతదేశంలో విద్యారంగం-సవాళ్లు అనే అంశంపై మాట్లాడారు. నీట్‌పై దేశవ్యాప్తంగా ఆందోళనల నేపథ్యంలో ప్రపంచమంతా భారతదేశాన్ని ప్రశ్నిస్తోందన్నారు. విద్యారంగానికి నిధుల శాతాన్ని పెంచాలన్నారు. ప్రతి డిగ్రీ కళాశాలను రెసిడెన్షియల్ కళాశాలగా మార్చాలన్నారు.

కరీంనగర్‌లో భారీ వర్షం




బుధవారం రాత్రి కరీంనగర్‌లో భారీ వర్షం కురిసింది. పట్టణ రోడ్లన్నీ జలమయం అయ్యాయి. పలుచోట్ల ఇళ్లలోకి నీరు రావడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మంకమ్మతోట టూటౌన్ పక్కన ఏరోప్లేన్ బిల్డింగ్ వద్ద ఇళ్లలోకి నీరు చేరింది. వీధులు జలమయం అయ్యాయి.

యువకుడి అనుమానాస్పద మృతి


శివారెడ్డి (ఫైల్)

కరీంనగర్ క్రైం, జూన్ 26 : కరీంనగర్ లోయర్ మానేర్ డ్యాం నీటి గుంతలో ఒక యువకుడు అనుమానాస్పదంగా మృతి చెంది ఉన్నాడని కొత్తపల్లి పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం చింతకుంటలోని గ్రీన్‌హోమ్స్‌లో నివాసం ఉంటున్న సామ శివారెడ్డి(26) మంగళవారం రాత్రి పద్మనగర్ ప్రాంతంలోని ఒక ప్రైవేట్ స్కూల్ వెనుక వైపున జలాశయంలోని పెద్ద నీటి గుంతలో పడి మృతి చెంది ఉన్నాడు. చింతకుంటలో తన తండ్రి నిర్వహిస్తున్న సర్వీసింగ్ సెంటర్‌లో ఉన్న శివారెడ్డిని మంగళవారం సాయంత్రం 5గంటల ప్రాంతంలో అతడి స్నేహితుడు నిశాంత్ బైక్‌పై తీసుకు పోయాడని, ఆ తరువాత 8 గంటల ప్రాంతంలో శివా రెడ్డికి తన తల్లి ఫోన్ చేయగా అరగంటలో వస్తున్నట్లు తెలిపాడని, మళ్లీ 9:15 గంటలకు ఫోన్ చేసినట్లు మృతుడి తండ్రి సత్యారెడ్డి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కొద్దిసేపటి తరువాత మృతుడి సోదరుడు ఉదయ్‌రెడ్డికి నిశాంత్ అనే యువకుడు ఫోన్ చేసి శివారెడ్డి ప్రమాదవశాత్తు నీటి గుంతలో జారి పడి మృతి చెందాడని చెప్పినట్లు తెలిపారు. వెంటనే కుటుంబ సభ్యులంతా సంఘటనా స్థలానికి వెళ్లి అక్కడ ఉన్న శివారెడ్డి స్నేహితులను అడగగా సరైన సమాధానం ఇవ్వలేదని, శివారెడ్డికి ఈతవచ్చని పేర్కొన్నారు. గతంలో నిశాంత్‌కు శివారెడ్డికి మధ్య డబ్బుల గొడవ ఉందని, తన కొడుకు మరణంపై అనుమానాలున్నాయని మృతుడి తండ్రి సత్యారెడ్డి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మృతుడు శివారెడ్డి హైదరాబాద్‌లో ఒక కృత్రిమ అవయవాల తయారీ సంస్థలో పనిచేస్తున్నాడని, రెండు రోజుల కిందటే చింతకుంటకు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. శివారెడ్డితో పాటు సంఘటన స్థలంలో ఉన్న అతడి స్నేహితులు ముగ్గురు ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని సీఐ ప్రదీప్‌కుమార్ తెలిపారు.

బీఫార్మసీ సెమిస్టర్ ఫలితాలు విడుదల

గణేశ్‌నగర్, జూన్ 26: శాతవాహన విశ్వవిద్యాలయంలో మేలో నిర్వహించిన బీఫార్మసీ (సీబీసీఎస్) 3,4,5,6, సెమిస్టర్ల ఫలితాలను బుధవారం విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎస్వీ శ్రీరంగ ప్రసాద్ తెలిపారు. పరీక్షల ఫలితాలు శాతవాహన యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

డిగ్రీ పరీక్షల్లో 12 మంది విద్యార్థులు డీబార్

గణేశ్‌నగర్, జూన్ 26: శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో జరుగుతున్న డిగ్రీ, రెండో, నాలుగవ, సెమిస్టర్ పరీక్షల్లో బుధవారం 12మంది విద్యార్థులు డీబార్ అయినట్లు శాతవాహన విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎస్వీ శ్రీరంగప్రసాద్ తెలిపారు. స్వామి వివేకానంద డిగ్రీ కళాశాల ధర్మారంలో ముగ్గురు, ప్రభుత్వం డిగ్రీ కళాశాల, కోరుట్లలో ఒకరు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుజూరాబాద్‌లో ఒకరు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెట్‌పల్లిలో ఒకరు, ప్రభుత్వం డిగ్రీ కళాశాల మహదేవ పూర్‌లో ఆరుగురు విద్యార్థులను డీబార్ చేసినట్లు తెలిపారు.

ఎలక్ట్రానిక్ దుకాణంలో షార్ట్ సర్క్యూట్

రూ. 3 లక్షల సామగ్రి దగ్ధం

కోరుట్ల, జూన్ 26 : పట్టణంలోని గాంధీ రోడ్డులోని ఎలక్ట్రానిక్ దుకాణంలో షార్ట్ సర్క్యూట్‌తో సామగ్రి దగ్ధం అయినట్లు దుకాణం యజమాని ఎడ్డేలి సత్యనారాయణ తెలిపారు. బుధవారం మధ్యాహ్నం షాపులో ఉన్న సామగ్రి నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగినట్లు తెలిపారు. స్థానికులు గమనించి మంటలను ఆర్పివేయడంతో ప్రమాదం తప్పిందన్నారు. సుమారు రూ.3 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లినట్లు యజమాని సత్యనారాయణ తెలిపారు.

తాటిచెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి గాయాలు

సుభాష్‌నగర్, జూన్ 26: గన్నేరువరం మండలం పచ్చునూర్ గ్రామానికి చెందిన వడ్లకొండ వీరయ్య బుధవారం ఉదయం తాటి చెట్టు ఎక్కి కాలుజారి కిందపడగా తీవ్ర గాయాలయ్యాయి. అతన్ని వెంటనే కరీంనగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తర లించి మెరుగైన చికిత్స కోసం చల్మెడ ఆనందరావు ఆసుపత్రిలో చేర్పించారు. వీర య్యను సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కోడూరి పరశురాంగౌడ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్యగౌడ్‌లు పరామర్శించారు.

నకిలీ వీసాతో మోసం

● పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు
● కేసు నమోదు చేసిన పోలీసులు

మల్యాల, జూన్ 26: నకిలీ వీసాతో మోసం చేసిన హైదరాబాద్‌కు చెందిన ఒకరిపై కేసు నమోదు చేసినట్లు మల్యాల ఎస్సై-2 కుమారస్వామి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మల్యాల మండలం తక్కళ్లపల్లికి చెందిన జుట్టు శ్రీకాంత్‌ను ఉద్యోగం కోసం పోలండ్ పంపిస్తామని హైదరాబాద్‌కు చెందిన మావిళ్లపల్లి అభిలాస్‌రెడ్డి అనే వ్యక్తి రూ.3లక్షలు తీసుకున్నాడు. అక్కడ ప్రస్తుతం ఉద్యోగాలు లేవని ఫ్రాన్స్ పంపిస్తానని చెప్పి నకిలీ వీసా అప్పగించి మరో రూ.50వేలు వసూలు చేశాడు. అయితే ఆ వీసాతో ఈ నెల 12న ముంబైలోని ఏయిర్‌పోర్టుకు వెళ్లగా అక్కడ ఇమ్మిగ్రేషన్ అధికారులు అది నకిలీ వీసా అని శ్రీకాంత్‌ను పోలీసులకు అప్పగించారు. దీంతో అతను ఇప్పుడు జైల్‌లో ఉండగా అభిలాష్‌రెడ్డిపై అతని తండ్రి లింగారెడ్డి మల్యాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు అభిలాష్‌రెడ్డిపై ఇమ్మిగ్రేషన్ యాక్టు కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. శ్రీకాంత్‌తో పాటు మల్యాలకు చెందిన రఫీక్‌ఖాన్, ముదాం నాగరాజ్‌తో పాటు పలువురిని మోసం చేసినట్లు ఫిర్యాదులు ఉన్నాయని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

గుడంబా స్థావరాలపై పోలీసుల దాడులు


గుడంబా బట్టీని ధ్వంసం చేస్తున్న ఎస్ఐ సందీప్‌కుమార్, సిబ్బంది

రామగిరి, జూన్ 26: మండలంలోని బేగంపేట్ గ్రామశివారులోని కంచల చెరువు సమీపంలో ఏర్పాటు చేసిన గుడంబా స్థావరాలపై ఎస్ఐ సందీప్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది బుధవారం దాడులు చేశారు. ఈ దాడుల్లో 12వేల లీటర్ల బెల్లం పానకం, సామగ్రిని ధ్వంసం చేశారు. గుడంబా తయారు చేసి, విక్రయించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. హెడ్‌కానిస్టేబుల్ రాంబాబు, కానిస్టేబుల్స్ సదానందం, రవి తదితరులు పాల్గొన్నారు.

అత్యాచారం కేసులో నిందితుడి రిమాండ్

మెట్‌పల్లి, జూన్, 26: ఓ యువతిపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడిని రిమాండ్‌కు తరలించి నట్లు బుధవారం ఎస్సై చిరంజీవి తెలిపారు. కోరుట్ల పట్టణానికి చెందిన మహ్మద్ జుబేర్‌ఖాన్ ఓ యువతిపై అత్యాచారానికి పాల్పడినట్లు ఈ నెల 24న మెట్‌పల్లి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు అందినట్లు తెలిపారు. సీఐ నిరంజన్‌రెడ్డి విచారణ చేపట్టి జుబేర్‌ఖాన్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

భార్య ఆత్మహత్యకు కారకుడైన వ్యక్తికి జైలు శిక్ష

కరీంనగర్ లీగల్, జూన్ 26: భర్త వేధింపులు భరించలేక ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న కేసులో నిందితుడైన భర్త మాధవరావు సుమన్ (38)కు మూడు సంవత్సరాల జైలు శిక్ష, 2 వేల రూపాయల జరిమానా విధిస్తూ కరీంనగర్ ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జ్ ఆర్ శ్రీలేఖ బుధవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం గుంటూరు జిల్లా తెనాలి మర్సిపేటకు చెందిన మన్నవరాణిని అదే జిల్లా వేమురు మండలం వరాహపురంకు చెందిన మాధవరం సుమన్‌తో 2012లో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. 2017లో బతుకుదెరువు కోసం గంగాధర మండలం గర్షకుర్తికి వచ్చి స్థిరపడ్డారు. కొద్ది రోజుల తర్వాత తాగుడుకు బానిసై భార్యను వేధించడంతో ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ కేసులో సాక్షులను విచారించిన జడ్జి శ్రీలేఖ నిందితుడికి జైలు శిక్ష విధించారు.

వృద్ధుడి ఆత్మహత్య

పెగడపల్లి,జూన్ 26: పెగడపల్లి మండలంలోని కీచులాటపల్లి గ్రామానికి చెందిన మారుపాక లచ్చయ్య (70) అనే వృద్ధుడు బుధవారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. లచ్చయ్య కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఎన్ని మందులు వాడినా వ్యాధి నయం కాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఇంటి ఎదుట గల గుడిసెలో ఉరివేసుకుని మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి కుమారుడు బాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి


గంగాధర్ (ఫైల్)

పెగడపల్లి, జూన్ 26: పెగడపల్లి మండలంలోని బతికెపల్లి శివారులో బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని సుద్దపల్లి గ్రామానికి చెందిన బలుసు గంగాధర్ (31), ముంజ రాజు అనే యువకులు ఇరువురు ద్విచక్ర వాహనంపై పెగడపల్లి నుంచి సుద్దపెల్లికి వెళ్తుండగా బతికెపల్లి గ్రామ శివారులోని సుద్దపల్లి లింగాపూర్ గ్రామాలకు వెళ్లే నాలుగు రోడ్ల కూడలిలలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. తీవ్రంగా గాయాల పాలైన ఇద్దరిని గ్రామస్థులు జగిత్యాల ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలోనే బలుసు గంగాధర్ మృతి చెందినట్లు తెలిపారు. ముంజ రాజు పరిస్థితి విషమంగా ఉండటంతో కరీంనగర్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ద్విచక్ర వాహనాన్ని టాటా ఏస్ ట్రక్ ఢీకొట్టినట్లు ప్రచారం జరుగుతోంది. సంఘటనా స్థలాన్ని ఎస్.ఐ రామకృష్ణ సందర్శించి, ప్రమాదానికి కారణమైన వాహన ఆచూకీ కోసం సీసీ పుటేజీలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

భవనంపై నుంచి పడి..

కరీంనగర్ క్రైం, జూన్ 26: సుభాష్‌నగర్‌లో మంగళవారం రాత్రి భవనంపై నుంచి ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడి పులి సుమన్ కుమార్(40) మృతి చెందాడని మూడో ఠాణా పోలీసులు తెలిపారు. ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్న సుమన్‌కుమార్ మంగళవారం సాయంత్రం భార్య, పిల్లలతో రేకుర్తిలోని బంధువుల ఇంటికి వెళ్లి రాత్రి 11 గంటల ప్రాంతంలో ఇంటికి వచ్చారు. ఇంటి ట్యాంక్‌లో నీరు లేకపోవటంతో మోటార్ ఆన్ చేసి, రెండో అంతస్థులోని ట్యాంక్ నిండిందో లేదో చూసి కిందకు దిగే క్రమంలో నీటి పాకురుతో ఉన్న చోట కాలు జారి కింద పడిపోయాడని మృతుడి తండ్రి రిటైర్డ్ ఎస్ఐ పులి నర్సింగం ఫిర్యాదు చేశారు. తీవ్ర గాయాలతో ఆసుపత్రికి తరలించగా బుధవారం తెల్లవారు జామున 2 గంటల ప్రాంతంలో మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

జగిత్యాలలో పర్మిట్ రూం వద్ద మందుబాబుల వీరంగం

ఒకరిపై కత్తితో దాడి

జగిత్యాల టౌన్, జూన్ 26: జగిత్యాల జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్‌లో ఉన్న ఓ వైన్స్ పర్మిట్ రూం వద్ద మందుబాబులు వీరంగం సృష్టించారు. పర్మిట్ రూం నిర్వహించే వ్యక్తిపై కూరగాయలు కోసే కత్తితో దాడి చేయగా స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్‌లో ఉన్న ఓ వైన్స్ పర్మిట్ రూంలోకి పట్టణానికి చెందిన శేఖర్, పుల్లయ్య అనే ఇద్దరు వెళ్లి మద్యం సేవించారు. పర్మిట్ రూంలో ఉన్న కొంత ఫుడ్‌ను తీసుకున్నారు. అతిగా మద్యం సేవించిన అనంతరం బయటకు వెలుతున్న శేఖర్‌ను పర్మిట్ రూం నిర్వాహకుడు బిల్లు చెల్లించాలని కోరగా శేఖర్‌తో పాటు పుల్లయ్య అనే ఇద్దరు వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. కౌంటర్‌పై ఉన్న కురగాయలు కోసే కత్తితో బెదిరించి దాడికి పాల్పడడంతో నిర్వాహకుడు రాకేష్‌కు స్వల్ప గాయాలయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

బైక్‌ల దొంగ అరెస్ట్

సిద్దిపేట క్రైం, జూన్ 26: సిద్దిపేట పట్టణంలో అంతర్ జిల్లా బైక్ దొంగను, అరెస్ట్ చేసి 19 బైకులను వన్ టౌన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ వెల్లడించారు. పట్టణంలోని పాత బస్టాండ్ చౌరస్తాలో బుధవారం వన్ టౌన్ పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా నిజామాబాద్ జిల్లా మక్లూరు మండలం ధర్మారం గ్రామానికి చెందిన కుమ్మరి సాయి కుమార్ అనుమానాస్పదంగా కనపించాడన్నారు. అదుపులోకి తీసుకుని విచారించగా అతడు పలు జిల్లాల్లో బైక్ దొంగతనాలకు పాల్పడినట్లు తేలిందన్నారు. అతడు కరీంనగర్ జిల్లా పరిధిలో మూడు, జగిత్యాల జిల్లా పరిధిలో ఒకటి, రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో ఒక బైక్ దొంగిలించాడని సీపీ తెలిపారు.

29 నుంచి హెచ్‌సీఏ ఉమెన్స్ లీగ్ ఓపెన్ సెలెక్షన్స్

కరీంనగర్ స్పోర్ట్స్, జూన్ 26: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే హెచ్‌సీఏ ఉమెన్స్ లీగ్ ఓపెన్ సెలక్షన్స్‌ను ఈనెల 29,30 తేదీల్లో నిర్వహించనున్నారని ఉమ్మడి కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వి.ఆగంరావు, మురళీధర్ రావులు తెలిపారు. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నారని తెలిపారు. పోటీల్లో పాల్గొనుటకు ఆసక్తిగల ఉమ్మడి జిల్లా మహిళా క్రీడాకారులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవలసి ఉంటుందని పేర్కొన్నారు. హెచ్‌సీఏ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని పూర్తి యూనిఫాం, క్రికెట్ కిట్ బ్యాగ్‌తో ఉప్పల్ స్టేడియంలో రిపోర్ట్ చేయాలని వారు పేర్కొన్నారు.

గురుకుల అభ్యర్థుల సమస్యలు పరిష్కరించాలి

» సర్కార్‌కు వారి బాధలు కనిపించట్లేదా?: హరీశ్‌రావు

హైదరాబాద్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): రాజకీయాలే పరమావధిగా నడుస్తున్న ప్రజా ప్రభుత్వానికి గురుకుల టీచర్ పోస్టుల అభ్యర్థుల బాధలు కనిపించకపోవడం బాధాకరమని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంత్రులు, అధికారులను కలిసి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా.. సీఎం ఇంటి ముందు మోకాళ్ల మీద నిలబడి అభ్యర్థించినా గురుకుల అభ్యర్థుల మొర అలకించకపోవడం శోచనీయమన్నారు. బుధవారం ఆయన 'ఎక్స్' వేదికగా గురుకుల అభ్యర్థుల నిరసనకు మద్దతు ప్రకటించారు. వారి సమస్యలను తక్షణం పరిష్కరించాలని బీఆర్ఎస్ తరఫున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోస్టులు బ్యాక్‌లాగ్ కాకుండా రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం అన్నింటినీ భర్తీ చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కాగా, కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీలో నెలకొన్న ఇబ్బందులను పరిష్కరించేందుకు జీవో46ను సవరించాలని బీఆర్ఎస్ నేత రాకేశ్‌రెడ్డి డిమాండ్ చేశారు. జీవో46కు సంబధించిన కేసు విచారణను అడ్వకేట్ జనరల్ ఉద్దేశపూర్వకంగా వాయిదా వేయించారని ఆరోపించారు.

కేసీఆర్ భూముల కోసమే అలైన్‌మెంట్ మార్చారు

» 'ఆర్‌ఆర్‌ఆర్' భూనిర్వాసితుల ఐక్య వేదిక

గజ్వేల్, జూన్ 26: తన భూముల విలువ పెంచుకునేందుకే మాజీ సీఎం కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు రీజినల్ రింగ్‌రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) అలైన్‌మెంట్‌ను మార్చారని భూనిర్వాసితుల ఐక్య వేదిక నేతలు మండిపడ్డారు. ఈ అలైన్‌మెంట్‌ను మార్చాల్సిందేనంటూ వారు డిమాండ్ చేశారు. బుధవారం గజ్వేల్‌లో ఆర్‌ఆర్‌ఆర్ భూనిర్వాసితులు ర్యాలీ, ధర్నా నిర్వహించారు. అనంతరం గజ్వేల్ ఆర్డీవో బన్సీలాల్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇప్పటికే తమ భూముల నుంచి కొండపోచమ్మ సాగర్ కాలువలు వెళ్లాయని వెళ్లాయని, ఇప్పుడు రీజినల్ రింగ్ రోడ్డు వెళ్తే.. ఆత్మహత్యలే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూములకు ఆర్డీవో ఎకరాకు రూ.7.50లక్షలు మాత్రమే ఇస్తామంటున్నారని, ఆ డబ్బుతో ఏం వస్తుందని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల ముందు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలిసినప్పుడు తమకు న్యాయం చేస్తామన్నారని, ఇప్పుడు టెండర్లను పిలుస్తున్నట్లు ప్రకటించడం సరికాదని ఆక్షేపించారు. ఇప్పటికే ఉన్న చిట్యాల-సంగారెడ్డి 161 జాతీయ రహదారినే రీజినల్ రింగ్ రోడ్డుగా మార్చాలని డిమాండ్ చేశారు.

రుణమాఫీకి షరతులు..వెన్నుపోటే: కిసాన్‌మోర్చా

హైదరాబాద్, జూన్ 26(ఆంధ్రజ్యోతి): రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ప్రారంభ, ముగింపు తేదీలు అంటూ షరతులు విధించడం.. రైతులకు వెన్నుపోటు పొడవడమేనని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి విమర్శించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం జరిగిన రాష్ట్ర పదాధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.2లక్షల రుణమాఫీపై తుక్కుగూడ సభలో రాహుల్ గాంధీతో హామీ ఇప్పించారని, దాన్ని అమలు చేయకపోతే ప్రజలే ఆ పార్టీ నేతల తుక్కు రేగ్గొడతారని హెచ్చరించారు. ఖరీఫ్‌లో పెట్టుబడికి డబ్బులు లేక రైతులు అల్లాడుతుంటే... అభిప్రాయ సేకరణ అంటూ ఆటలాడుతున్నారని మండిపడ్డారు. షరతులు లేకుండా రుణమాఫీ అమలు చేయాలని, లేదంటే బీజేపీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.

పెన్షనర్ల సమస్యలపై ఉద్యమిస్తాం: జేఏసీ

సమస్యల పరిష్కారం కోసం జూలై నుంచి ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించినట్లు తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల జేఏసీ వెల్లడించింది. ఈ మేరకు బుధవారం సీఎస్‌కు నోటీసు అందజేసినట్లు జేఏసీ చైర్మన్ కె.లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి శుభాకర్‌రావు తెలిపారు. పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి అనేక సందర్భాల్లో వినతి పత్రాలు ఇచ్చినా పట్టించుకోలేదని పేర్కొన్నారు. ఈ మేరకు జూలై 15న అన్ని జిల్లా కేంద్రాల్లో సమావేశాలు పెట్టి కలెక్టర్లకు వినతిపత్రాలు ఇస్తామని వెల్లడించారు. వేలాది మంది పెన్షనర్లతో జూలై 30న ఇందిరాపార్కు వద్ద మౌనదీక్ష చేస్తామని తెలిపారు.

అవినీతికి పాల్పడలేదని పొన్నం చెప్పగలరా?

» మంత్రుల అవినీతిని బ్లాక్ బుక్‌లో నమోదు చేస్తున్నాం

» బీఆర్ఎస్ మళ్లీ వచ్చాక ఎవర్నీ వదిలిపెట్టం: కౌశిక్‌రెడ్డి

బంజారాహిల్స్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): అవినీతికి పాల్పడలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ దేవుడిపై ప్రమాణం చేస్తారా? అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి నిలదీశారు. ఆయన ప్రమాణం చేస్తే క్షమాపణ చెప్పేందుకు తాను సిద్ధమని ప్రకటించారు. ఫ్లై యాష్ తరలింపులో మంత్రి పొన్నం ప్రభాకర్ రూ.100 కోట్ల మేర అవినీతికి పాల్పడ్డారని ఆరోపించిన కౌశిక్‌రెడ్డి.. జూబ్లీహిల్స్ టీటీడీ ఆలయానికి వస్తే నిరూపిస్తానని సవాల్ విసిరారు. ఈ మేరకు బుధవారం టీటీడీ ఆలయానికి వచ్చిన కౌశిక్‌రెడ్డి.. అక్కడ మీడియాతో మాట్లాడారు. తన ఆరోపణలపై మంత్రి పొన్నం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. లీగల్ నోటీసులు పంపిస్తే భయపడేది లేదని స్పష్టం చేశారు. ఫ్లై యాష్ లారీలను తానే స్వయంగా హుజూరాబాద్‌లో పట్టుకున్నానని, వే బ్రిడ్జికి తరలించి తూకం వేస్తే 76 టన్నులు పైగా తీసుకెళ్తున్నట్లు తేలిందన్నారు. నిబంధనల ప్రకారం 16 టైర్ల లారీలో 36 టన్నులు మాత్రమే తీసుకువెళ్లాల్సి ఉంటుందని తెలిపారు. ఈ వ్యవహారంలో రవాణా శాఖ మంత్రికి సంబంధం లేదా?అని ప్రశ్నించారు. మంత్రుల అవినీతిని బ్లాక్ బుక్‌లో నమోదు చేస్తున్నట్టు, మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ఎవరినీ వదిలేది లేదని హెచ్చరించారు.



ప్రధాని మోదీని కలిసిన బండారు దత్తాత్రేయ, కుటుంబ సభ్యులు

మోదీకి గవర్నర్ దత్తాత్రేయ అభినందనలు

న్యూఢిల్లీ, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నరేంద్ర మోదీకి హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ అభినందనలు తెలిపారు. బుధవారం ఢిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో ప్రధాని మోదీని దత్తాత్రేయ కుటుంబ సభ్యులతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కృష్ణభగవానుని 'విరాట్ స్వరూప్' విగ్రహాన్ని ప్రధానికి బహూకరించారు. గవర్నర్ సతీమణి బండారు వసంత, కుమార్తె బండారు విజయలక్ష్మి, అల్లుడు, డాక్టర్ బి.జిగ్నేష్ రెడ్డి, బండారు శివశంకర్, మనవరాళ్లు యశోధర రెడ్డి, వేదాంషి రెడ్డిలు మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. యశోధర, వేదాంషి ప్రధాని కోసం రెండు పాటలు పాడగా.. మోదీ వారిని ప్రత్యేకంగా అభినందించి, ఆశీర్వదించారు. మరోవైపు.. ప్రధానిమోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాను త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డి కలిశారు.

మేడిగడ్డ డిజైన్ ఒకటైతే..నిర్మాణం మరోరకంగా

» తుమ్మిడి హెట్టిని పునఃపరిశీలించాలి: కోదండరాం

హైదరాబాద్, జూన్ 26(ఆంధ్రజ్యోతి): మేడిగడ్డ ప్రాజెక్టు డిజైన్ ఒకటైతే నిర్మాణం మరోరకంగా చేశారని, అందుకే అది కుంగిందని టీజేఎస్ అధినేత కోదండరాం అన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యత లేదని, నిర్వహణ కూడా సరిగా లేదని ఆరోపించారు. ఈ విషయాలను డ్యామ్ సేఫ్టీ అధికారులే వెల్లడించారని చెప్పారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ సుజల స్రవంతి పేరుతో కాంగ్రెస్ హయాంలో తుమ్మిడిహెట్టి వద్ద చేపట్టిన ప్రాజెక్టుకు సంబంధించి రూ.800కోట్ల ఖర్చుతో కాల్వల నిర్మాణం చేపట్టారని గుర్తుచేశారు. తుమ్మిడి హెట్టిని పునఃపరిశీలన చేసి కొంతమేరకు పనులు చేసినట్లయితే.. అప్పుడు చేపట్టిన కాల్వల ద్వారా నీటిని తీసుకొచ్చే అవకాశం ఉందన్నారు. మేడిగడ్డ తప్పిదానికి బాధ్యులపై చర్యలు తీసుకుని శిక్షలు వేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్తు కొనుగోళ్లకు సంబంధించి విచారణ కమిషన్ వేయాలని అడిగిందే బీఆర్ఎస్ వాళ్లన్నారు. ఇప్పుడు కమిషన్‌కు అర్హత లేదని చెప్పి.. వాస్తవాలు తెలియకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రైల్‌రోకో కేసులో కేసీఆర్‌తో పాటు తానూ ఉన్నానని గుర్తు చేసిన కోదండరాం.. ఉద్యమకారులందరిపై కేసులు తొలగించాలని కోరాల్సింది పోయి.. ఆయనపైన ఉన్న కేసులే తొలగించాలనడం విడ్డూరమన్నారు.

స్పీకర్.. అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదు

» మెయిల్, స్పీడ్ పోస్టులో ఫిర్యాదులు పంపాం

» పోచారం, సంజయ్‌ను అనర్హులుగా ప్రకటించాలి

» ఇళ్లకు వెళ్లి కండువాలు కప్పడం సిగ్గుచేటు: జగదీశ్‌రెడ్డి



హైదరాబాద్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : బీఆర్ఎస్ తరఫున గెలిచిన పోచారం శ్రీనివాస్‌రెడ్డి, సంజయ్ కుమార్ కాంగ్రెస్‌లో చేరడం చట్ట వ్యతిరేకమని, వారిని అనర్హులుగా ప్రకటించాలని ఎమ్మెల్యే జి.జగదీశ్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కలిసి ఫిర్యాదు చేద్దామంటే ఆయన అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని ఆరోపించారు. ఆ ఇద్దరిపై అనర్హత వేటువేయాలని కోరుతూ స్పీకర్, అసెంబ్లీ కార్యదర్శికి వేర్వేరుగా ఈ మెయిల్, స్పీడ్ పోస్టు ద్వారా ఫిర్యాదులు పంపామన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వారిద్దరిపై స్పీకర్ చర్యలు తీసుకోకుంటే న్యాయపరంగా ముందుకెళ్తామన్నారు. పాంచ్‌న్యాయ్‌లో ఫిరాయింపులను ఆమోదించబోమని చెప్పిన కాంగ్రెస్.. ఇప్పుడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఎలా చేర్చుకుంటోందని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో చట్టప్రకారం రెండు వంతుల మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమ పార్టీలో చేరారని గుర్తు చేశారు. తమ పార్టీలో చేరిన వారంతా కేసీఆర్ వద్దకు వచ్చి కండువాలు కప్పుకొన్నారని, కానీ.. ఇప్పుడు రేవంత్ ఇంటింటికి తిరిగి కండువాలు కప్పడం సిగ్గుచేటన్నారు.

ఫిరాయింపులపై కేటీఆర్ మొసలి కన్నీరు

» త్వరలోనే బీఆర్ఎస్ నుంచి మరిన్ని చేరికలు: విప్ ఆది శ్రీనివాస్



హైదరాబాద్, జూన్ 26(ఆంధ్రజ్యోతి): పార్టీ ఫిరాయింపులపైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. మొసలి కన్నీరు కారుస్తున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆరోపించారు. గతంలో టీడీపీ నుంచి గెలిచిన తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను బీఆర్ఎస్‌లో చేర్చుకుని మంత్రిని చేసినప్పుడు కేసీఆర్‌ను ఎందుకు నిలదీయలేదని ప్రశ్నించారు. 2019లో 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీఆర్ఎస్‌లో చేర్చుకున్నప్పుడు ప్రజాస్వామ్యం ఎటు పోయిందో కేటీఆర్ చెప్పాలన్నారు. సీఎల్పీ మీడియా హాల్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు కేసీఆర్.. తన ఫామ్ హౌస్‌లో వీడ్కోలు పార్టీ ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. ఆ పార్టీ మునుగుతున్న నావ అని, రేవంత్‌రెడ్డి అనే తుఫానులో ఆ పార్టీ కొట్టుకుపోవడం ఖాయమని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేలను హీనాతి హీనంగా చూసిన చరిత్ర కేసీఆర్‌ది అని ధ్వజమెత్తారు. త్వరలోనే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి మరిన్ని చేరికలుంటాయని స్పష్టం చేశారు. ఆ పార్టీలో మిగిలేది నలుగురేనన్నారు. కాగా, దివ్యాంగులకు ఉన్నత విద్యలో 5శాతం రిజర్వేషన్ కల్పించిన సీఎం రేవంత్‌రెడ్డి.. వారి ఆత్మబంధువుగా మారారని టీపీసీసీ దివ్యాంగుల సెల్ చైర్మన్ ముత్తినేని వీరయ్య కొనియాడారు.

మెట్టు దిగిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

కాంగ్రెస్సే ముఖ్యమని వెల్లడి.. కేసీ వేణుగోపాల్, దీపాదాస్ మున్షీతో భేటీ

» ఫలించిన అధిష్ఠానం బుజ్జగింపులు

» కాంగ్రెస్‌తోనే జాతి ఐక్యత: జీవన్ రెడ్డి

» పార్టీలో మొదటి నుంచి ఉన్నవారికి ప్రాధాన్యం: దీపాదాస్ మున్షీ

న్యూఢిల్లీ, జూన్ 26(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వీడడం ఖాయమన్న వార్తలకు ఫుల్‌స్టాప్ పడింది. తనకు సమాచారం ఇవ్వకుండానే జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను కాంగ్రెస్‌లో చేర్చుకున్నారని తీవ్ర మనస్తాపం చెందిన జీవన్‌రెడ్డి ఎట్టకేలకు మెట్టు దిగారు. కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్నవాళ్ల అభిప్రాయాల ఆధారంగానే చేరికలు, ఇతర విషయాలలో ముందుకెళతామని అధిష్ఠానం హామీ ఇవ్వడంతో ఆయన శాంతించారు. రంగంలోకి దిగిన ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పరిస్థితిని చక్కబెట్టారు. మూడ్రోజులుగా అసంతృప్తితో రగిలిపోతూ పార్టీని వీడేందుకు సిద్ధపడిన జీవన్‌రెడ్డికి పార్టీ అధిష్ఠానం నుంచి పిలుపు వచ్చింది. కేసీ వేణుగోపాల్ ఫోన్ చేసి ఢిల్లీ రావాలని కోరడంతో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి బుధవారం సాయంత్రం జీవన్ రెడ్డి ఢిల్లీకి చేరుకున్నారు. తెలంగాణ భవన్‌లోని శబరి బ్లాక్‌లో జీవన్‌రెడ్డితో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అరగంటపాటు చర్చలు జరిపారు. అయినా జీవన్‌రెడ్డి వెనక్కి తగ్గలేదు. ఆ తర్వాత ముగ్గురూ కలిసి కేసీ వేణుగోపాల్ ఇంటికి వెళ్లి ఆయనతో భేటీ అయ్యారు. కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లోకి వెళ్లినా తాను పార్టీని నమ్ముకుని ఉన్నానని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి చెప్పినట్లు తెలిసింది. కాంగ్రెస్‌లో ఎమ్మెల్యే సంజయ్ చేరికపై అసంతృప్తి వ్యక్తం చేశారని సమాచారం. జీవన్‌రెడ్డిని బుజ్జగించిన పెద్దలు.. పార్టీ అండగా ఉంటుందని, దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పుంజుకుంటున్న సమయంలో పార్టీని వీడవద్దని కోరినట్లు తెలిసింది. దీంతో చల్లబడిన జీవన్‌రెడ్డి సమ్మతించారు. భేటీ అనంతరం బయటికి వచ్చాక జీవన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. తనకు కాంగ్రెస్సే ముఖ్యమంటూ వెల్లడించారు. కార్యకర్తలను కాపాడుకోవడం ఏ పార్టీకైనా ముఖ్యమని అన్నారు. కార్యకర్తల ఆత్మగౌరవాన్ని దృష్టిలో పెట్టుకుని, వారి ఆలోచనలకు అనుగుణంగానే నిర్ణయాలు తీసుకోవాలన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మెరుగైన ఫలితాలు వచ్చాయని, లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో రాహుల్‌గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, జాతి ఐక్యతను కాంగ్రెస్ కాపాడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల హామీలను కాంగ్రెస్ నెరవేరుస్తుందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో అమలుకాని పథకాలను తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఏకకాలంలో రూ.31 వేల కోట్లతో రుణమాఫీకి కాంగ్రెస్ సంకల్పించదని ఆయన హర్షం వ్యక్తం చేశారు.



ఢిల్లీలోని తెలంగాణ భవన్ వద్ద ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

ఫిరాయింపులపై బీఆర్ఎస్ మాట్లాడటమా?: దుద్దిళ్ల

పార్టీలో సీనియర్ నేత అయిన జీవన్‌రెడ్డిని కించపరచడం తమ ఉద్దేశ్యం పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే చేరికను అగౌరవంగా, అమర్యాదగా భావించి ఉండవచ్చన్నారు. పార్టీలో చేరికలకు తలుపులు తెరిచే ఉన్నాయన్నారు. కాంగ్రెస్‌లో మొదటి నుంచి ఉన్నవారికి ప్రాధాన్యం తగ్గకుండా చూస్తామని స్పష్టం చేశారు. ఏ నిర్ణయం తీసుకున్నా కేసీ వేణుగోపాల్‌తో చర్చించే తీసుకుంటామని చెప్పారు. మీడియా అడిగిన ప్రశ్నలకు స్పందిస్తూ.. టీపీసీసీ అధ్యక్ష పదవిపై నిర్ణయం అధిష్ఠానానిదేనని ఆమె పేర్కొన్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ నేతల విమర్శలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. ఫిరాయింపులపై ప్రశ్నించేందుకు ఆ పార్టీకి కాస్త అయినా నైతికత ఉండాలని మండిపడ్డారు. అధికారంలో ఉండగా కాంగ్రెస్‌ను అంతం చేయాలని ప్రయత్నించారన్నారు. ఇపుడు బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య మార్పు ఎలా ఉందో స్పష్టంగా కనపడుతోందని ఆయన పేర్కొన్నారు.

డ్రగ్స్‌కు బానిసైతే భవిష్యత్తు అంధకారం

» యువత వ్యసనాలు వీడి ఉన్నత లక్ష్యాలు చేరాలి: జూపల్లి

» మాదక ద్రవ్యాల మత్తులోనే లైంగిక దాడులు, హత్యలు: సీతక్క

మాదాపూర్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మాదకద్రవ్యాలకు బానిసైతే ఉజ్వల భవిష్యత్తు అంధకారమవుతుందని, యువత వ్యసనాలను వీడి లక్ష్యం వైపు అడుగులేసి ఉన్నత స్థాయికి చేరుకుని భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలని ఎక్సైజ్, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మాదాపూర్‌లోని శిల్పకళావేదికలో తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో ఆధ్వర్యంలో నిర్వహించిన 'డ్రగ్స్ నియంత్రణ.. అక్రమ రవాణాపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మంత్రి సీతక్కతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూపల్లి మాట్లాడుతూ.. మానవ జన్మ ఎంతో ఉత్తమమైనదని.. కానీ చెడు వ్యసనాల కారణంగా అనారోగ్యం పాలైన చాలామంది అర్ధాంతరంగా తనువు చాలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచానికి ఉగ్రవాదం తర్వాత అంతటి పెనుసవాలుగా డ్రగ్స్ వినియోగం మారిందన్నారు. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు కూడా డ్రగ్స్ చేరడం ఆందోళన కలిగించే విషయమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో డ్రగ్స్ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఎంతో డ్రగ్ పెడ్లర్లతో పాటు వినియోగిస్తున్న వారినీ అదుపులోకి తీసుకుని కేసులు పెట్టామని వెల్లడించారు. సీతక్క మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల మాఫియా ప్రపంచాన్ని గడగడలాడించి, కోట్లు కొల్లగొడుతోందన్నారు. మాదకద్రవ్యాల మత్తులో లైంగిక దాడులు, హత్యలు చేస్తున్నారని, పెద్దపల్లిలో చిన్నారిపై లైంగికదాడి హత్య ఘటన మనసును కలవరపెట్టిందన్నారు. డ్రగ్స్ అనర్థాలపై మెగాస్టార్ చిరంజీవి సందేశంతో కూడిన వీడియో, పాటను మంత్రులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీజీపీ రవి గుప్తా, మాజీ క్రికెటర్ మిథాలీరాజ్, సినీ నటులు సుమన్, తేజా సజ్జా, గాయకుడు రామ్ మిరియాల, అధికారులు పాల్గొన్నారు.

ఐటీఐఆర్ మంజూరు చేసే వరకు మాట్లాడుతూనే ఉంటా

» కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను కలుస్తా

» ప్రతిపక్షంగా మా బాధ్యత మేము నిర్వహిస్తాం

» కాంగ్రెస్ ఐటీఐఆర్ మంజూరు చేసినప్పుడు.. రఘునందన్ రావు బీఆర్ఎస్‌లో ఉన్నడు

» నాకష్టంతోనే నేను ఎదిగా: తూర్పు జగ్గారెడ్డి

హైదరాబాద్, జూన్ 26(ఆంధ్రజ్యోతి): కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం హైదరాబాద్‌కు ఐటీఐఆర్‌ను మంజూరు చేసే వరకూ దానిపై మాట్లాడుతూనే ఉంటానని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి స్పష్టం చేశారు. పార్లమెంటు సమావేశాలు అయిపోయిన తర్వాత కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ను కలిసి వినతిపత్రం ఇస్తానని, రద్దయిన ఐటీఐఆర్‌ను తిరిగి తీసుకురావాలని కోరతానని వెల్లడించారు. ప్రతిపక్షం తరఫున తమ బాధ్యత నిర్వర్తిస్తామని వెల్లడించారు. గాంధీభవన్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో 14 ఎంపీ సీట్లు కాంగ్రెస్‌కు వచ్చుంటే.. రాహుల్‌గాంధీ ప్రధాని అయ్యేందుకు అవకాశం ఉండేదేమోనన్నారు. అప్పుడు తామంతా రాహుల్ దగ్గర కూర్చుని హైదరాబాద్‌కు తిరిగి ఐటీఐఆర్‌ను మంజూరు చేయించుకుని ఉండేవాళ్లమని పేర్కొన్నారు. హైదరాబాద్‌కు సోనియా, మన్మోహన్‌సింగ్ ఇచ్చిన ఐటీఐఆర్‌ను మోదీ ప్రభుత్వం రద్దు చేయకుండా ఉంటే రాష్ట్రంలోని యువతకు ఈ పదేళ్లలో సుమారు 15లక్షల ఉద్యోగాలు వచ్చుండేవన్నారు. ఆ ప్రాజెక్టు అమలై ఉంటే సెజ్‌లు, ఇండస్ట్రియల్ పార్కులు, ట్రేడ్, వేర్ హౌస్ జోన్లు, ఎక్స్‌పోర్టు ఓరియెంటెడ్ యూనిట్లు హైదరాబాద్‌లో విస్తరించి ఉండేవని పేర్కొన్నారు. ప్రభుత్వానికీ పెద్ద ఎత్తున ఆదా యం సమకూరి ఉండేదన్నారు. ఇంత గొప్ప ప్రాజెక్టును ఎన్డీయే ప్రభుత్వం నిలిపేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం నుంచి ఎన్నికైన 8మంది బీజేపీ ఎంపీలు ప్రత్యేకంగా దృష్టి పెట్టి ఐటీఐఆర్‌ను తిరిగి తెచ్చేందుకు కృషి చేయాలని కోరారు.



గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న జగ్గారెడ్డి

నా కష్టంమ్మీద నేను ఎదిగా

"ఐటీఐఆర్ గురించి నాకు అఆలు కూడా తెలియవని బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు అంటున్నారు. ఎడ్యుకేషన్‌పరంగా నేను వీక్ అయుండొచ్చు. ఇంటర్ ఫెయిల్ అయ్యాను కూడా. రఘునందన్‌రావు పుస్తకాలు చదివితే.. నేను జీవితాన్ని చదివిన. పుస్తకాల్లో ఎవరో రాసింది ఉంటది. మెరిట్ స్టూడెంట్‌కు అనుభవాలు ఉండవు. జీవితాన్ని చదివిన వాడికి కష్టాలు, అనుభవాలు ఉంటయి" అని జగ్గారెడ్డి అన్నారు. తల్లిపాలు తాగి రొమ్ము గుద్దిండంటూ తనపై రఘునందన్‌రావు విమర్శలు చేస్తుండని, కానీ ఇక్కడ తల్లి పాత్రే తనదన్న సంగతి ఆయన తెలుసుకోవాలన్నారు. తన చిన్నతనంలో తమ దగ్గర ఆరెస్సెస్ శాఖలు నడుస్తుంటే.. పిల్లలమైన తాము గంట సేపు ఆడుకుని ప్రచారక్‌లు ఏదో చెబితే విని వస్తుండేవాళ్లమని చెప్పారు. రఘునందన్‌రావు బీజేపీలోకి డైరెక్టుగా వచ్చిండు కాబట్టి ఆ శాఖల గురించి ఆయనకు తెలియదన్నారు. ఐటీఐఆర్ మంజూరు చేసినప్పుడు ఆయన బీఆర్ఎస్‌లోనే ఉన్నారన్నారు. తన కష్టం మీద, తన తల్లి ప్రోత్సాహంతో తాను ఎదిగానని చెప్పారు. ప్రజా సమస్యలపై పోరాటాలు చేసి జైలుకూ వెళ్లానన్నారు. తన జోలికి వస్తే బీజేపీలో ఉండే కుళ్లు, కుతంత్రాలు చర్చకు పెడతానని హెచ్చరించారు.

ప్రాణాలు తీస్తున్న మద్యం

» 2019లో ప్రపంచ వ్యాప్తంగా 26 లక్షల మరణాలు

» ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక

హైదరాబాద్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మద్యం పానం ప్రజారోగ్యంపై తీవ్ర దుష్ప్రభావం చూపిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా లక్షల సంఖ్యలో మరణాలకు కారణమవుతోంది. 'గ్లోబల్ స్టేటస్ రిపోర్టు ఆన్ ఆల్కాహాల్ అండ్ హెల్త్ అండ్ ట్రీట్మెంట్ ఆఫ్ సబ్‌స్టాన్స్ యూజ్ డిజార్డర్' పేరిట ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో) ఇటీవల విడుదల చేసిన నివేదిక ఈ విషయాన్ని స్పష్టం చేసింది. మద్యం వినియోగానికి సంబంధించి 2019 నాటికి ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాల నుంచి సేకరించిన గణాంకాల ఆధారంగా డబ్ల్యూహెచ్‌వో ఈ నివేదిక రూపొందించింది. దీని ప్రకారం 2019 నాటికి ప్రపంచవ్యాప్తంగా 40 కోట్ల మంది ఆల్కహాల్, మాదక ద్రవ్యాల వినియోగ రుగ్మతతో జీవిస్తున్నారు. వీరిలో 20.9కోట్ల మంది మందుబాబులు ఉన్నారు. మద్యపానం వల్ల కలిగే అనారోగ్యాల వల్ల 2019లో ప్రపంచ వ్యాప్తంగా 26 లక్షల మరణాలు సంభవించాయి. మొత్తం మృతుల్లో 20 లక్షల మంది పురుషులే ఉండడం గమనార్హం. అంతేకాక, మరణించిన వారిలో 20-39 ఏళ్ల లోపు వారే అత్యధికంగా ఉన్నారు. భారత్ విషయానికొస్తే 2019 నాటికి దేశ జనాభాలో 31 శాతం మంది మద్యపానం చేసే వారున్నారు. దేశంలోని పురుషుల్లో 40.9 శాతం మంది, మహిళల్లో 20.8 శాతం మంది మద్యపానం చేసేవారున్నారు. మద్యపానం వల్ల మరణించిన వారి సంఖ్యలోనైతే భారత్ ఏకంగా చైనాను అధిగమించింది. భారత్‌లోని ప్రతీ లక్ష మంది జనాభాలో 38 మంది మద్యం వల్ల మరణిస్తే చైనాలో ఈ సంఖ్య కేవలం 16గా ఉంది. కాగా, మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ప్రపంచవ్యాప్తంగా 2.98 లక్షల మంది మృత్యువాత పడ్డారు. కాగా, 2019 నాటికి ప్రపంచవ్యాప్తంగా తలసరి మద్యం వినియోగం 5.5 లీటర్లు(ఏడాదికి ఒక వ్యక్తి తాగే మద్యం)గా ఉంది. భారత్‌లో ఇది 4.9 లీటర్లుగా ఉండగా 2030 నాటికి అది 6.7 లీటర్లకు చేరనుందని డబ్ల్యూహెచ్‌వో అంచనా వేసింది.

మహిపాల్‌రెడ్డి చూపు.. బీజేపీ వైపు?

కమలం గూటికి చేరనున్న పటాన్‌చెరు ఎమ్మెల్యే?

» ఈడీ తనిఖీలతో ఆందోళనలో బీఆర్ఎస్ నేత?

» ఢిల్లీకి రహస్య టూర్



పటాన్‌చెరు, జూన్ 26: బీఆర్ఎస్‌కు మరో షాక్ తగలనుందా? పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి బీజేపీలో చేరుతారా? ఇటీవల ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) జరిపిన తనిఖీల నేపథ్యంలో ఈ నిర్ణయానికి వచ్చారా? అంటే.. మహిపాల్‌రెడ్డి ఆకస్మికంగా ఢిల్లీ పర్యటనకు వెళ్లడంతో ఈ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బుధవారం జహీరాబాద్ మాజీ ఎంపీ, బీజేపీ నాయకుడు బీబీ పాటిల్‌తో మహిపాల్‌రెడ్డి సమావేశం కావడం కూడా ఆయన బీజేపీ వైపు అడుగులు వేస్తున్నారన్న అభిప్రాయాన్ని కలిగిస్తున్నాయి. అయితే గతంలో బీఆర్ఎస్ తరఫున రెండుసార్లు జహీరాబాద్ ఎంపీగా పనిచేసిన బీబీ పాటిల్‌తో మహిపాల్‌రెడ్డికి సన్నిహిత సబంధాలున్నందున.. ఆ చనువుతో ఆయనను కలిశారనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. కానీ, గత పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు పటాన్‌చెరు నియోజకవర్గంలో లక్ష పైచిలుకు ఓట్లు సాధించడంతో.. ఓటుబ్యాంకు బీజేపీ వైపు మళ్లిందన్న సంకేతాలు కనిపించాయి. బీఆర్ఎస్ ఏకంగా మూడో స్థానానికి పడిపోవడంతో తమ రాజకీయ భవిష్యత్తు ఏమిటన్న ప్రశ్న స్థానిక బీఆర్ఎస్ నేతల మెదళ్లను తొలుస్తోంది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం ఇదే ఫలితాలు వస్తే కేడర్ మిగలదన్న భావన వ్యక్తమవుతోంది. అయితే ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి తొలుత కాంగ్రెస్‌లో చేరతారని ప్రచారం జరిగినా.. ఈడీ సోదాల తరువాత పరిణామాలు వేగంగా మారిపోయాయి. పటాన్‌చెరు నియోజకవర్గంలో తన ప్రధాన అనుచరులుగా చెప్పుకొనే వారికి సైతం చెప్పకుండా ఆయన ఢిల్లీకి వెళ్లారు. కేవలం కేసు పనిమీద న్యాయవాదులను కలిసేందుకు వెళ్లినట్లు ఆయన అనుచరులు చెబుతున్నా.. బీజేపీ నేత బీబీ పాటిల్‌తో మంతనాలకు సంబంధించి మాత్రం సమాధానం కరువైంది. అంతేకాకుండా బీజేపీ సంగారెడ్డి జిల్లా ముఖ్యనాయకుడు సైతం ఎమ్మెల్యే వెంట వెళ్లడం అనుమానాలు మరింత బలపడేలా చేస్తోంది.

కాంగ్రెస్ చేరేందుకు స్థానికంగా వ్యతిరేకత

మహిపాల్‌రెడ్డి తొలుత కాంగ్రెస్‌లో చేరేందుకే ప్రయత్నాలు చేశారని, కానీ.. ఆయన ప్రయత్నాలను స్థానిక కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా వ్యతిరేకించడంతో వెనక్కి తగ్గారని సమాచారం. నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్‌గౌడ్, మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి రెండో స్థానంలో నిలిచిన నీలం మధు ముదిరాజ్.. ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి చేరికను వ్యతిరేకించినట్లు తెలిసింది. మరోవైపు మహిపాల్‌రెడ్డి, ఆయన సోదరుడు మధుసూదన్‌రెడ్డి ఇళ్లు, కార్యాలయాల్లో ఈడీ అధికారులు ఇటీవల తనిఖీ చేసి పెద్ద ఎత్తున స్థిరాస్తులకు సంబంధించిన డాక్యుమెంట్లు, నగదును స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. దీంతోపాటు బినామీలుగా భావిస్తున్న కొందరిని ఈడీ కార్యాలయానికి పిలిపించి అక్రమాస్తులపై ఆరా తీస్తున్నట్లు సమాచారం. కిష్టారెడ్డిపేట గ్రామానికి చెందిన ఓ బిల్డర్ మధుసూదన్‌రెడ్డికి బినామీగా వ్యవహరిస్తున్నట్లు ఆధారాలు లభ్యం కావడంతో ఆయన నుంచి వివరణ అడిగారు. మిగతా బినామీ వ్యక్తులు ఈడీ నుంచి తప్పించుకునేందుకు నానా పాట్లు పడుతున్నారని తెలిసింది. ఎవరికి ఎప్పుడు ఈడీ నుంచి పిలుపు వస్తుందో, ఎవరి ఇళ్లలో సోదాలు చేస్తారోనన్న భయంతో వారు బిక్కుబిక్కుమంటున్నారు.

6 నెలల్లో అన్నీ తారుమారవుతాయి

(మొదటి పేజీ తరువాయి)

చూస్తున్నారన్న మాటలు కార్యకర్తల నుంచి వినిపిస్తున్నాయి. ఈ తరుణంలో ఆయన కేసీఆర్‌ను కలవడంతో ఆ ఊహాగానాలకు తెరపడినట్టేనని కొందరు భావిస్తుండగా, మరికొందరు నాయకులు మాత్రం పార్టీ మారే అవకాశాలను కొట్టిపారేయలేమని వాదిస్తున్నారు. ఐదుగురు ఎమ్మెల్యేలు కేసీఆర్‌ను కలిసి చర్చలు జరిపినప్పుడు మాజీ మంత్రి హరీశ్‌రావు కూడా ఉన్నట్లు సమాచారం. లక్ష్మారెడ్డి వెంట నియోజకవర్గ నాయకులు తరలివెళ్లారు. నాయకులందరూ కేసీఆర్‌తో ఫొటోలు దిగిన అనంతరం అక్కడే భోజనాలు చేశారు. ఆయనను కలిసిన వారిలో మాజీ మంత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్సీ తాతామధు, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు. వారితో కేసీఆర్ సుదీర్ఘంగా చర్చించారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు దాదాపు ఐదు గంటల పాటు కేసీఆర్ ఫాంహౌస్‌కు వచ్చిన కార్యకర్తలను కలిశారు.

వృద్ధుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

కరీంనగర్ టౌన్, జూన్ 26: వృద్ధుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ చట్టం కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. ఫిర్యాదులపై విచారణ జరిపి వారికి తగిన న్యాయం చేయాలన్నారు. ఈ సమావేశంలో కరీంనగర్, హుజూరాబాద్ ఆర్డీవో కుందారపు మహేశ్వర్, రమేష్‌బాబు, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, సఖి అడ్మినిస్ట్రేటర్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లా స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్, జూన్26: కరీంనగర్ జిల్లా స్థాయి క్రీడా పాఠశాలల ప్రవేశాలకు ఎంపిక పోటీలను గురువారం నిర్వహిస్తున్నామని జిల్లా యువజన క్రీడాధికారి బి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ స్టేడియంలో ఉదయం 8గంటల నుంచి ఈ ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి ఎంపికైన బాల బాలికలు ఆధార్ కార్డు, జిరాక్స్, 4వ తరగతి స్టడీ సర్టిఫికెట్స్, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో మండల స్థాయిలో ఎంపికైన దరఖాస్తులను వెంట తెచ్చుకోవాలని సూచించారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

కరీంనగర్ రూరల్, జూన్26: కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బుర్ర హరీష్ ఆధ్వర్యంలో రుణమాఫీ ప్రకటన చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిని తిరుపతి, రూరల్ మండల ఉపాధ్యక్షుడు పాలకుర్తి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి కాశిపాక మురళీకృష్ణ, మాజీ ఎంపీటీసీ బుర్ర కనుకయ్య, నాయకులు గాజుల లచ్చయ్య, గాజుల శివ, అనిల్, క్రాంతి, న్యాలం అనిల్, ధర్మ పాల్గొన్నారు.

ఆఖరి మజిలీకి అవస్థలు

-దహన సంస్కారాలకు బేడ బుడగ జంగాల అవస్థలు

రామడుగు, జూన్ 26 : రామడుగు మండలం గోపాల్‌రావ్‌పేట గ్రామంలోని బేడ బుడగ జంగాల కాలనీ వాసులకు దహన సంస్కారాల నిర్వహణ కోసం సరైన దారి లేకపోవడంతో వారు అరిగోస పడుతున్నారు. బుధవారం అదే కులానికి చెందిన పెద్ద గణనాథం అనే వృద్ధుడు మృతిచెందగా దహన సంస్కారాలు చేయడంలో యువకులు అవస్థలు పడ్డారు. గ్రామంలో వైకుంఠధామం ఉన్నప్పటికీ ఆ కాలనీ వాసులు దాన్ని ఉపయోగించుకోలేకపోతున్నారు. ఆ కులంలో మృతిచెందిన వారిని పూడ్చిపెట్టే ఆచారం ఉంటుంది. దీంతో గతంలో వారికి కేటాయించిన స్థలంలో దహన సంస్కారాలు చేస్తుంటారు. కాగా వ్యవసాయ పనులు ప్రారంభం కావడంతో ముళ్ళ పొదల్లో నుంచి పాడెను మోసారు. శ్మశాన వాటికకు దారి ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు అధికారులను కోరుతున్నారు.

కరీంనగర్-2 డిపోను పరిశీలించిన ఆర్టీసీ ఈడీ

భగత్‌నగర్, జూన్ 26: కరీంనగర్-2 డిపోను ఆర్టీసీ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి.వినోద్‌కుమార్ బుధవారం పరిశీలించారు. కరీంనగర్-2 డిపోకు ఎలక్ట్రికల్ బస్సులు రానున్నందున మౌళిక వసతుల కల్పన, విద్యుత్ సరఫరాకు సంబంధించిన ఏర్పాట్లు, ఛార్జింగ్ స్టేషన్లు, బస్సులునిరంతరాయంగా పంపుటకు సంబంధించిన వివిధ విభాగాలకు చెందిన అధికారులతో మాట్లాడారు. డిపో యార్డు సిమెంట్ కాంక్రీటు పనులను పరిశీలించారు. డిపోలోని బస్సులను తనిఖీ చేసి సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ ఎన్ సుచరిత, డిప్యూటి రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) ఎస్ భూపతిరెడ్డి, (మెకానికల్) కె.సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ వెంకటేశ్వర్‌రావు, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) రవీందర్, కరీంనగర్-2 డిపో మేనేజర్ వి మల్లయ్య సూపర్‌వైజర్లు పి విజయలక్ష్మి, ఆర్ జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

కరీంనగర్ కల్చరల్, జూన్ 26: నగరంలోని జ్యోతినగర్, వేంకటాద్రి కాలనీలో మహాలక్ష్మీ గోదా సమేత వేంకటేశ్వరస్వామి చతుర్థ వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయాన్ని వివిధ రకాల పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. సాయంత్రం సేనాధిపతి ఉత్సవం, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, అంకురార్పణ, చతుర్వేద పారాయణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష ఉపాధ్యక్షులు వేంకటేశ్వర్లు, గోపాలరావుతో పాటు మురళి, అనంతరెడ్డి, మల్లారెడ్డి, నారాయణరెడ్డి, పరంధాములు, ప్రధానార్చకుడు దీవి కృష్ణకిషోర్, భక్తులు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్ ఎదుట ఆందోళన

కరీంనగర్ టౌన్, జూన్ 26: నీట్, ఎన్టీఏ రద్దుచేయాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నేడు గురువారం కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు జిల్లా స్టీరింగ్‌కమిటీ సభ్యుడు, డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూముల తిరుపతి ఒక ప్రకటనలో అన్నారు.

హౌసింగ్‌బోర్డులో రోడ్లను డ్యామేజీ చేయడం లేదు

కరీంనగర్ టౌన్, జూన్ 26: స్మార్ట్ సిటి ప్రాజెక్టు కింద 24/7 వాటర్ సప్లయ్ కోసం చేపడుతున్న పనుల్లో కేవలం రెండు ప్రాంతాల్లో 15 ఎంఎం మాత్రమేనని వాటిని కూడా నాణ్యతా ప్రమాణాలతో కాంక్రీట్ మరమ్మత్తులు చేశామని మున్సిపల్ డిప్యూటి ఇంజనీర్ ఒక ప్రకటనలో తెలిపారు. మంచినీటి పైపులైను పనులు జరుగుతున్నాయని అన్నారు.

కేసీఆర్‌ను కలిసిన తిమ్మాపూర్ ఎంపీపీ


కేసీఆర్‌కు వేంకటేశ్వరుడి చిత్రపటం అందజేస్తున్న ఎంపీపీ దంపతులు

తిమ్మాపూర్, జూన్ 26: ఎంపీపీ కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి దంపతులు, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌తో కలిసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేంకటేశ్వ రుడి చిత్రపటాన్ని కేసీఆర్‌కు అందజేశారు. ఈ కేసీఆర్ మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బంది పడవద్దని, ఆపద సమయంలో పార్టీ అండగా ఉంటుందని అన్నట్లు ఎంపీపీ వనిత దేవేందర్‌రెడ్డి తెలిపారు.

'మానసిక వికలాంగుల పాఠశాలను ఆదుకోవాలి'

తిమ్మాపూర్, జూన్ 26: మానసిక వికలాంగుల పాఠశాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని పాఠశాల ట్రస్ట్ చైర్మన్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి కోరారు. బుధవారం ఎల్ఎండీ కాలనీలో జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్టు ఆధ్వర్యంలో నడుస్తున్న మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాలలో ట్రస్టు చైర్మన్ చాడ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి పాఠశాలను నిర్వహిస్తున్నామన్నారు. పాఠశాలలో ప్రస్తుతం 200 మంది మానసిక వికలాంగులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇతరులపై ఆధారపడుతున్న మానసిక వికలాంగులకు ప్రభుత్వం వయస్సును పరిగణలోకి తీసుకోకుండా నిధులను కేటాయించాలని కోరారు. కార్యక్ర మంలో ట్రస్టీ కొమురు ఎల్లారెడ్డి, ట్రస్టు సభ్యులు సముద్రాల జనార్దన్‌రావు, భగవాన్, మధుసూదన్‌రావు, రమణారెడ్డి, ఏవో బాలరాజు, ప్రిన్సిపాల్ సతీష్ పాల్గొన్నారు.

'ఉనికి కోసమే బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల యత్నం'

హుజూరాబాద్‌రూరల్, జూన్ 26: నియోజకవర్గంలో ఉనికిని చాటుకునేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు యత్నిస్తున్నారని బీజేపీ జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్ విమర్శించారు. బుధవారం మండలంలోని వెంకట్రావ్‌పల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఫ్లైయాష్ తరలింపులో మంత్రి పొన్నం ప్రభాకర్ వందకోట్ల స్కామ్‌కు పాల్పడ్డారంటూ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆరోపణలు చేస్తే.. వాటిపై చర్చకు రావాలంటూ కాంగ్రెస్ నాయకులు సవాళ్లు విసరుతూ నియోజకవర్గంలో గందరగోళ పరిస్థితులు తీసుకొచ్చారన్నారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి తీరును ప్రజలు గమనిస్తున్నారన్నారు. సమావేశంలో నాయకులు ముత్యంరావు, కుమార్, రవీందర్, సదయ్య, ప్రశాంత్ పాల్గొన్నారు.

జాతీయ నేతలను కలిసిన కాంగ్రెస్ నాయకుడు


కొప్పుల రాజుతో దొంత రమేష్

హుజూరాబాద్, జూన్ 26: కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జాతీయ కోఆర్డినేటర్ కొప్పుల రాజు, యూత్ కాంగ్రెస్ జాతీ య అధ్యక్షుడు బీవీ శ్రీనివాస్‌ను టీపీసీసీ ఎస్సీ సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్ ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాల యంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించారు.

'బీజేపీ, కాంగ్రెస్‌లు రిజర్వేషన్లకు వ్యతిరేకం'


ఛత్రపతి సాహు మహరాజ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఎస్పీ నాయకులు

సుభాష్‌నగర్, జూన్26: బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రిజర్వేషన్లు, రాజ్యాంగానికి వ్యతిరేకమని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిశాని రాంచంద్రం విమర్శించారు. బుధవారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో ఛత్రపతి సాహు మహరాజ్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన కులాల రాజ్యాధికార ఆకాంక్షలకు అంకురార్పణ చేసిన గొప్ప వ్యక్తి ఛత్రపతి సాహు మహరాజ్ అని కొనియాడారు. 1902లో తన రాజ్యంలో అనగారిన కులాలకు బాగస్వామ్యం కల్పించేందుకు ఆలోచన చేసి 50శాతం రిజర్వేషన్లు కల్పించారని అన్నారు. సమాజంలో శూద్రులు బాగుపడా లంటే విద్య ఒక్కటే సరైన ఆయుధం అని భావించి అన్ని వర్గాలకు విద్యను అందించేందుకు తన రాజ్యంలో పాఠశాలలను స్థాపించి నిమ్నవర్గాలకు విద్య అందించారన్నారు. ఎన్నో గొప్ప గొప్ప చట్టాలను రూపొందించారని అందులో బాల్య వివా హాల నిషేదచట్టం, వితంతు పునర్వివాహ చట్టం, కులనిర్మూలన చట్టం, హిందూ లా చట్టం వంటి అనేక చట్టాలను రూపొందిం చారన్నారు. చట్టాలను రూపొందించడమే కాకుండా ఆనాటి సమాజంలో ఉన్న బ్రాహ్మణ ఆదిపత్యాన్ని బద్ధలు కొట్టి బహుజన కులాలకు అనుకూలమైన చట్టాలు చేశారన్నారన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, ప్రతిపక్షమైన కాంగ్రెస్ కూటమి రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. రాజ్యాంగ రక్షణ అని రాజ్యాంగాన్ని పట్టుకున్న కాంగ్రెస్ ఆనాడు బాబాసాహెబ్ అంబేడ్కర్‌ని అసెంబ్లీకి ఎన్నిక కాకుండా అడ్డుకుందన్నారు. ఆర్టికల్ 340ద్వారా బీసీలకు అన్ని రంగాల్లో రిజర్వేషన్లు అందించాలని రాజ్యాంగంలో పొందుపరిస్తే దానికోసం కమీషన్ ఏర్పాటు చేయకపోతే అంబేడ్కర్ తన మంత్రి పదవికి రాజీనామా చేశారని తెలిపారు. బహుజన అగ్రకుల నిరుపేదలందరూ బహుజన ఉద్యమంను బలోపేతం చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మాతంగి అశోక్, జిల్లా అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్, జిల్లా ఇంచార్జిలు మంద బాలయ్య, కల్లెపల్లి రాజేందర్, ఉపాధ్యక్షుడు ఏనుగుల లింగయ్య కోశాధికారి గిన్నారపు మహేష్, జిల్లా కార్యదర్శులు పల్లె ప్రశాంత్‌గౌడ్, మారెపల్లి మొగిలయ్య, నిశాని రాజమల్లు, వేల్పుల మల్లేష్, గోపు భాస్కర్, గడపల విజయ్‌కుమార్, మాతంగి తిరుపతి, మంద సమ్మయ్య సుమలత, ప్రియదర్శిని, రజిత, తదితరులు పాల్గొన్నారు.

29న పూజా సామగ్రి అమ్మకానికి వేలం

కరీంనగర్ కల్చరల్, జూన్ 26: దేవాదాయశాఖ పరిధిలోగల నగరంలోని మంకమ్మతోట వేంకటేశ్వరాలయంలో కొబ్బరి కాయలు, వాహన, పూజా సామాగ్రి అమ్ముకునే హక్కు కోసం శనివారం ఉదయం 11-30 గంటలకు వేలం నిర్వహిస్తున్నట్లు ఈఓ నాగారపు శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఔత్సాహికులు ఆలయంలో సంప్రదించాలని కోరారు.

లయన్స్‌క్లబ్ సభ్యుల ప్రమాణ స్వీకారం

భగత్‌నగర్, జూన్ 26: లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ భగత్‌నగర్ అధ్యక్షులుగా సిరిపురం ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేశారు. బుధవారం నగరంలోని రేకుర్తిలో సాన్వి యూనియర్ కళాశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ భగత్‌నగర్ క్లబ్ యొక్క నూతన సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా రెండవ ఉప గవర్నర్ లయన్ మోర బద్రేశం, జిల్లా జాయింట్ సెక్రెటరీ నడిపెల్లి ప్రసాద్ రావు, జిల్లా పరిపాలన అధికారి సుదీర్‌రావు, జోనల్ చైర్‌పర్సన్ బాలకిషన్‌లు హాజరై నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు సిరిపురం ప్రసాద్, కార్యదర్శి బాల రత్నం, ట్రెజరర్ వాసాల రామచంద్రంచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు విద్యార్థులకు పుస్తకాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ సిహెచ్ రవీందర్, క్లబ్ పూర్వ అధ్యక్షుడు బి పెరుమారావు, వి రాజిరెడ్డి, సభ్యులు శ్రీనివాస్, వెంకన్న, మల్లేశం, సురేందర్, జయానంద్, వీరస్వామి, శ్రీనివాస్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మల్కాపూర్ రైతు సేవా సమితి కార్యవర్గం

భగత్‌నగర్, జూన్ 26: మల్కాపూర్ రైతు సేవా సమితి (రి.నెం.451,2024) కార్యవర్గాన్ని అధ్యక్షుడు నరహరి లక్ష్మారెడ్డి ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా కొత్త సంపత్, ప్రధాన కార్యదర్శిగా పండుగ లక్ష్మీపతి, కోశాధికారిగా కాసర్ల రమణారెడ్డి, జాయింట్ సెక్రెటరీగా సింగిరెడ్డి సంపత్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా గొల్లపల్లి సేనాపతిలను నియమించారు.

ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సీఎం రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు ఏకకాలంలో చేస్తామని ప్రకటించడం పట్ల కృతజ్ఞతలు తెలుపుతూ రైతు భరోసా, రైతులు సేద్యం చేసిన భూమికి ఇవ్వాలని, బోనస్ సన్నవడ్లకే కాకుండా దొడ్డువడ్లకు ఇవ్వాలన్నారు.

గ్రామ పంచాయతీకి భూమి దానం

భగత్‌నగర్, జూన్ 26: కొత్తపల్లి మండలం ఆసిఫ్‌నగర్‌కు చెందిన దూలం మధుసూదన్ తన ఆరు గుంటల భూమిని గ్రామ పంచాయతీకి దానం చేశాడు. గ్రామంలోని మురికి నీరు బయటకు వెళ్లేందుకు మురికి కాలువ నిర్మాణంతో పాటు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా డిటీఆర్ ఏర్పాటు కోసం అవసరమైన భూమిని అందించాడు. జీపికి భూమిని దానం చేసిన మధుసూదన్‌కు గ్రామస్థుల పక్షాన మాజీ సర్పంచ్ కడారి శాంతశ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

'అగ్నిపథ్'ను రద్దు చేయాలి


బస్టాండ్ చౌరస్తాలో ఆందోళన చేస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

భగత్‌నగర్, జూన్ 26: నిరుద్యోగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే అగ్నిపథ్‌ను వెంటనే రద్దుచేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మండ్లపల్లి యుగేందర్ డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని బస్టాండ్ చౌరస్తాలో ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన కార్యక్రమంచేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అత్యంత కీలకమైన రక్షణ వ్యవస్థలో ఆర్మీకి తూట్లు పొడిచే విధంగా ప్రభుత్వం అగ్నిపథ్ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. మోడీ ప్రభుత్వం ఏకపక్షంగా నల్ల చట్టాలను తీసుకు వచ్చిందన్నారు. ఎన్నికల ముందు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామి ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత నిరుద్యోగులకు మొండి చేయి చూపించిందన్నారు. జాతీయ స్థాయిలో సమగ్ర జాతీయ యువజన విధానం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ నగర ప్రధాన కార్యదర్శి చెంచల మురళి, భాస్కర్, వంశి, శేఖర్, ఫిరోజ్‌భాయ్, నరేందర్, వినయ్, నగేష్, శ్రీమాన్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

'ట్రాన్స్‌జెండర్లకు అండగా ఉంటాం'

కరీంనగర్ టౌన్, జూన్ 26: ట్రాన్స్‌జెండర్లకు అన్ని విధాల అండగా ఉంటామని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో ట్రాన్స్‌జెండర్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్లు డ్రైవింగ్ నేర్చుకుంటే ప్రైవేట్ బస్సు డ్రైవర్లుగా ఉద్యోగాలు ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఆసక్తి ఉన్న వారు డ్రైవింగ్‌లో శిక్షణ పొందాలన్నారు. ట్రాన్స్ జెండర్లు సంఘాలు ఏర్పాటు చేసి స్వయం ఉపాధి కోసం చేయూతనందిస్తామన్నారు. రుణాలు అందించి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ట్రాన్స్‌జెండర్లకు గుర్తింపు సర్టిఫికెట్లను అందించారు. సమావేశంలో సఖి కేంద్రం అడ్మినిస్ట్రేటర్ లక్ష్మి, ట్రాన్స్‌జెం దర్లు తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి'



సైన్స్ కళాశాల వద్ద నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నేతలు

భగత్‌నగర్, జూన్ 26: సైన్స్ కళాశాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నగర అధ్యక్ష, కార్యదర్శులు ఇషాక్, ఆసంపల్లి వినయ్‌సాగర్ మాట్లాడుతూ కరీంనగర్‌లో అసంపూర్తిగా ఉన్న సైన్స్ వింగ్ కళాశాల నూతన భవనాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. పాత భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయని నూతన భవనాల పనులు ప్రారంభించి నాలుగు సంవత్సరాలు కావస్తున్నా పూర్తి చేయడం లేదన్నారు. విద్యార్థులు వారి ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని చదువుతున్నా పట్టించుకోవడం లేద న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు తిప్పారపు రోహిత్ నగర ఉపాధ్యక్షుడు రాకేష్, రితీష్, మనోజ్, సురేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి


ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి, అధికారులు

తిమ్మాపూర్, జూన్ 26: మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మండల కేంద్రంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యువత తాము ఎంచుకున్న లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు కలెక్టర్ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ పి శ్రీనివాసరావు, కరీంనగర్ టౌన్ ఏసీపీ నరేందర్, శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి సంక్షేమ అధికారి సబిత, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ ధనలక్ష్మి, డీఈవో జనార్దన్ రావు, డీఎంహెచ్‌వో సుజాత, తహసీల్దార్ కనకయ్య, సోషల్ వెల్ఫేర్ ఇన్‌చార్జి డీడీ హమీద్, నిషా ముక్తి చైర్మన్ కేశవరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్స్ జి వెంకటేశ్వర్లు, ప్రసాద్ రాజు, రాంనరసింహారెడ్డి పాల్గొన్నారు.

● హుజూరాబాద్: యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని హుజూరాబాద్ ఎక్సైజ్ సీఐ తాళ్లపల్లి శ్రీనివాస్ అన్నారు. బుధవారం హుజూరాబాద్ పట్టణంలోని కాకతీయ జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు మత్తు పదార్థాలతో జరిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ వినోద్, ఎస్ఐ సాంబయ్యగౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

● ఇల్లందకుంట: మండలంలోని టేకుర్తి మోడల్ స్కూల్‌లో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ, అవగాహన దినోత్సవం బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ సీఐ కిశోర్, ఎస్ఐ రాజకుమార్, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్, డాక్టర్ కళ్యాణ్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

● శంకరపట్నం: మండలంలోని మోడల్ స్కూల్లో విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హుజూరాబాద్ రూరల్ సీఐ వెంకట్, ఎస్ఐ లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● జమ్మికుంట: మత్తుకు యువత బానిస కావద్దని పట్టణ సీఐ వరంగంటి రవి అన్నారు. బుధవారం జమ్మికుంట పట్టణంలోని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిరోధంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ముష్కె వీర్రాజు, ప్రిన్సిపాల్ కుమారస్వామి, అధ్యాపకులు అంజిబాబు, రమేష్, సాగర్, మధుకర్, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

● కరీంనగర్ క్రైం: మాదకద్రవ్యాల వినియోగంతో వ్యవస్థ నాశనమవుతుందని, దీనిని రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కరీంనగర్ మూడో టౌన సీఐ జానిరెడ్డి అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా దినోత్సవం సందర్భంగా బుధవారం కరీంనగర్‌లోని పలు విద్యాసంస్థల్లో పోలీసుశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించారు.

● గణేశ్‌నగర్: ఎస్సారార్ కళాశాలలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్‌సీసీ కెడెట్స్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారి పి రాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వి వరప్రసాద్, డీడీ నాయుడు, బి సురేష్‌కుమార్, వి చంద్రమౌళి, డాక్టర్ కె శారద పాల్గొన్నారు.

● కరీంనగర్ రూరల్: అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా దిన్సోవంసందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికా సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి వెంకటేష్ ఆధ్వర్యంలో బొమ్మకల్ గ్రామ శివారులోని మహాత్మాజ్యోతి రావు పూలే తెలంగాణ వెనకబడిన తరగతుల పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

● గంగాధర: యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ కిరణ్‌రెడ్డి సూచించారు. బుధవారం డ్రగ్ నిరోద ప్రచారంలో భాగంగా మోడల్ స్కూల్‌లో అవగాహన సదస్సు నిర్వహించి పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గోల్డీ బల్బీర్ కౌర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రూ. 7,400 పలికిన పత్తి ధర

జమ్మికుంట రూరల్, జూన్ 26: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర 7,400 రూపాయలు పలికింది. బుధవారం మార్కెట్ యార్డుకు 17 మంది రైతులు 313 క్వింటాళ్ల విడిపత్తి తీసుకు వచ్చారు. ప్రైవేట్ ట్రేడర్స్ బహిరంగ వేలం ద్వారా గరిష్ఠ ధర 7,400, కనిష్ఠ ధర 6,760 రూపాయలు చెల్లించి కొన్నారు.

గంగాధర మండలంలో సర్వే ప్రారంభం

గంగాధర, జూన్ 26: మండలంలో అధికారులు భూ వినియోగ సర్వేను ప్రారంభించారు. మండలంలోని 19 రెవెన్యూ గ్రామాల పరిధిలో 12,594 సర్వే నంబర్లలో 2825 ఎర్ర్‌రాల్లో అధికారులు సర్వే చేయనున్నారు. ఈ సందర్భంగా మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఏఈఓలు,రెవెన్యూ అధికారులు సాగు భూముల వివరాలను సర్వే చేస్తున్నారు. భూమిలో వానకాలం, యాసంగిలో ఏ రకమైన పంటలు సాగు చేస్తున్నారు, బావులు, బోర్లు, చెరువులు, కాలువల ద్వారా సాగు చేస్తున్న వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరుస్తారు.

ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం


మానకొండూర్‌లో ప్రధాని దిష్టిబొమ్మను దహనం చేస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

హుజూరాబాద్, జూన్ 26: పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నీట్ పేపర్ లీకేజీని నిరసిస్తూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను బుధవారం దహనం చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నీట్‌లో జరిగిన అవకతవకలపై వెంటనే విచారణ జరపాలన్నారు. కార్యక్రమంలో నరేష్, శ్రావణ్, అనిల్, విష్ణువర్ధన్, రవితేజ, అజయ్, సాయి, రాజేష్, నరేష్, సంజయ్, గణేష్, రాము, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

● మానకొండూర్: నీట్‌ను రద్దు చేయాలని కోరుతూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దిష్టిబొమ్మను మానకొండూర్‌లో దహనం చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కేంద్ర సురేష్‌కుమార్, ముక్కెర సతీష్, సీత నాగరాజు, కనకం రాకేష్, వంగల మనోహర్, గట్టు తిరుపతి, సాగర్, అశోక్, సాయి, అజార్, హరీష్, కిరణ్, వివేక్, శేఖర్, చరణ్ పాల్గొన్నారు.

'మంత్రి పొన్నంపై ఆరోపణలు సరికాదు'

సుభాష్‌నగర్, జూన్26: మంత్రి పొన్నం ప్రభాకర్‌పై హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి నిరాధార ఆరోపణలు చేయడం సరికాదని కరీంనగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకారపు భాస్కర్‌రెడ్డి అన్నారు. బుధవారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాడి కౌశిక్‌రెడ్డి నిరాధార ఆరోపణలు మానుకోవాలన్నారు. ఏవైనా ఆధారాలు ఉంటే చూపించాలని, మంత్రి పొన్నం ఇప్పటికే అన్నారని తెలిపారు. దీనిపై ఎన్‌టీపీసీ అధికారులు ఒక నోట్ కూడా విడుదల చేశారని అందులో పొన్నం ప్రభాకర్ పాత్ర ఏముందని ప్రశ్నించారు. కౌశిక్‌రెడ్డి నియోజకవర్గంలో ఎన్నో ప్రజా సమస్యలున్నాయని వాటిని పట్టించుకోవాలని హితవు పలికారు. మరోసారి అసత్య ప్రచారాలు చేయవద్దని ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వాసాల రవీందర్, మాజీ నగర మైనార్టీ సెల్ అధ్యక్షుడు యంఏ కరీం, ఉపాధ్యక్షుడు బి.ఐలయ్య, మండల కార్యదర్శి ఒజ్జాల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

కోళ్ల ఫాంతో విద్యార్థులకు ఇబ్బందులు

కరీంనగర్ రూరల్, జూన్26: మండలంలోని చామనపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల సమీపంలో కోళ్ళ ఫాంతో పాఠశాలలో చదివే విద్యార్థులకు అసౌకర్యంగా మారిందని దానిని నిర్వహణ సరిగా లేకుండా రోగాల బారిన పడే అవకాశం ఉందని వెంటనే సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బుధవారం గ్రామ ప్రత్యేకాధికారి, యంపీఓ జగన్మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. పాఠశాల సమీపం లోనే కోళ్ళ ఫాం ఉన్నందున దాని నిర్వహణ సరిగా లేదని దీంతో దుర్గంధం వ్యాపించి విద్యార్థులు అసౌకర్యంగా, ఏకగ్రతతో చదవుకోలేకపోతున్నారని తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులకు అనారోగ్య సమస్యలకు దారి తీసే ప్రమాదం ఉన్నందున సమస్య లేకుండా పరిష్కరించాలని విన్నవించారు.

పోస్టర్ ఆవిష్కరణ

కరీంనగర్ కల్చరల్, జూన్ 26: ప్రపంచ మాదక ద్రవ్యాల నిరోధక దినం సందర్భంగా బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో సీనియర్ గాయకుడు కనపర్తి శ్రీనివాస్ రచించి దర్శకత్వం వహించిన, శ్రీనివాస టాకీస్ యూట్యూబ్ ఛానల్ రూపొందించిన 'మాదకద్రవ్యం' షార్ట్ ఫిల్మ్ పోస్టర్‌ను, సీడిని కలెక్టర్ పమేలా సత్పతి ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలతో వచ్చే అనర్థాలను ఫిల్మ్‌లో చక్కగా శ్రీనివాస్ అందించారని అన్నారు. అలాగే అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్, ఆర్‌డీఓ మహేశ్వర్ కూడా పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జన జానపద వృత్తి కళాకారుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు గుండ్ర కృపాదానం, నిర్మాత గణపతి శ్రీనివాస్, నటీ నటులు పాల్గొన్నారు.

నీట్‌ను రద్దు చేయాలి

కరీంనగర్ అర్బన్, జూన్ 26: నీట్‌ను రద్దు చేయాలని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పడాల రాహుల్ డిమాండ్ చేశారు. విద్యార్థులకు అండగా పార్లమెంట్ ముట్టడి కార్యక్రమానికి హాజరయ్యేందుకు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పడాల రాహుల్ ఆధ్వర్యంలో 50 మంది బుధవారం ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు కిమ్ ఫహద్, తోర్తి అరవింద్, జిల్లా అధికార ప్రతినిధులు ఎండీ అజీమ్, గట్టు ప్రశాంత్‌గౌడ్, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి అనురాగ్ దాసారపు ఉన్నారు.

'ఎమర్జెన్సీపై రాజకీయం తగదు'

సుభాష్‌నగర్, జూన్ 26: 1975లో నాటి ప్రధాని ఇందిరాగాంధీ హయాంలో భారత రాష్ట్రపతి ఎమర్జెన్సీ ప్రకటించారని, దానిపై ఇప్పుడు రాజకతీయ తగదని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమాక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్ అన్నారు. బుధవారం నగరంలో ఆయన మాట్లాడారు. 1971లో నిర్వహించిన ఎన్నికల్లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధి ప్రధానమంత్రి ఆఫీస్(పీఎంవో) సేవలను ఉపయోగించు కున్నదని, ఆమె పై పోటీ చేసిన రాజ్‌నారాయణ అలహాబాద్ హైకోర్టులో కేసు వేశారని తెలిపారు. ఆమె ఎన్నిక చెల్లదని అలహాబాద్ కోర్టు తీర్పు ఇచ్చిందని, ఆట్టి తీర్పుపై ఇందిరాగాంధి సుప్రీం కోర్టులో అప్పీల్ చేశారని తెలిపారు. అలహాబాద్ తీర్పుపై సుప్రీం కోర్టు స్టే విధించిందన్నారు. ఇంకెంతకాలం దీనిని రాజకీయం చేస్తారని ప్రశ్నించారు.

ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు

ఇల్లందకుంట, జూన్ 26: మండలంలోని సిరిసేడులో ముదిరాజ్‌లు పెద్దమ్మతల్లి బోనాలు బుధవారం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో జేకే, రెడ్డి సారంగం, పుట్ట కుమారస్వామి, పుట్ట రాజు, పద్మయ్య, చంద్రమౌళి, అశోక్, చిరంజీవి, శివ, రవి, చేరాలు, రాజకొంరయ్య, సాయిలు, రాయమల్లు, రెడ్డి కుమార్ పాల్గొన్నారు.

పాడి రైతులకు అవగాహన సదస్సు

వీణవంక, జూన్ 26: మండలంలోని మామిడాలపల్లి పాడి రైతులకు కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో డాక్టర్ జయకర్ పాడి రైతులు పశువుల పునరుత్పత్తి సామర్థ్యం పెంపుదలకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు కల్లెపు కోమల, నర్సింహారెడ్డి, సూపర్‌వైజర్ రాజేందర్, వీపీ నర్సింహస్వామి పాల్గొన్నారు.

వివిధ అంశాలపై మహిళలకు అవగాహన

హుజూరాబాద్ రూరల్, జూన్ 26: మండలంలోని సిర్సపల్లిలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం వివిధ అంశాలపై మహిళలకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా మహిళా సాధికారిక కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ కవిత, లిట్రసీ రోహిణి మాట్లాడుతూ ఆడపిల్లలను చిన్న చూపు చూడవద్దన్నారు. ఆడపిల్లలు, మహి ళలపై, పిల్లపై జరుగుతున్న లైంగిక వేధింపులు, వాటి నుంచి రక్షణ కల్పించే చట్టాలు, సఖి, 181 సెంటర్ సేవలు, ఆర్థిక అక్షరాస్యత, ఆర్థిక ప్రణాళిక, పొదుపుపై అవగాహన కల్పించారు.

ఘనంగా ఛత్రపతి సాహు మహరాజ్ జయంతి

హుజూరాబాద్, జూన్ 26: హుజూరాబాద్ పట్టణంలో మానవ వికాస వేదిక, బీఎస్పీ, మిత్ర సంఘాల ఆధ్వర్యంలో ఛత్రపతి సాహు మహరాజ్ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాగరాజు, బుచ్చయ్య, మల్లేష్, వెంకన్న, శ్రీనివాస్, రాజయ్య, ప్రశాంత్, మొగిలయ్య, సమ్మయ్య, మల్లయ్య, సారయ్య, స్వామి, అయిలయ్య, కొంరయ్య, ప్రభాకర్, రవీందర్, రాజు పాల్గొన్నారు.

వార సంత వేలం

చొప్పదండి, జూన్ 26: చొప్పదండి వారసంతకు బుధవారం మున్సిపల్ కార్యాలయంలో వేలం నిర్వహించారు. వార సంతను కొత్తూరి శ్రీనివాస్ 1.75 లక్షలకు, మేకల సంతను కొత్తూరి మహేశ్ 7.26 లక్షల రూపాయలకు దక్కించుకున్నాడు. మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ, కమిషనర్ నాగరాజు, మేనేజర్ ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో వేలాన్ని నిర్వహించారు.

ఆటపాటలతో విద్యనందించాలి

గంగాధర, జూన్ 26: ఆటపాటలతో ప్రీ స్కూల్ పిల్లలకు విద్యనందించాలని ఎంపీడీవో దమ్మని రాము అన్నారు. బుధవారం ఐసీడీఎస్ గంగాధర ప్రాజెక్టులో మూడు మండలాల అంగన్‌వాడీ టీచర్లకు ఈసీసీఈ ప్రీస్కూల్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ ఇన్‌చార్జి సీడీ పీవో సౌందర్య, పోషణ అభియాన్ డీసీ నాగరాజు, సూపర్ వైజర్లు రమాదేవి, రేణుక పాల్గొన్నారు.